ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

123210

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones: 74212, 7484

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 152

విజయవాడ, డిసెంబరు 4, 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు

భూత వైద్యుని హత్య

కయిరో, డిసెంబర్ 3—వివాహం అయిన కొద్ది రోజులకే కవుంసత్వం ప్రాప్తించిన సిరిహాన్ ముక్లెడ్ అనే 42 సంవత్సరాల వ్యక్తి తనను వేధిస్తున్న అదృశ్య శక్తుల పీడ వదిలించుకునేందుకు ఒక భూత వైద్యుడిని సంప్రతించాడు. ఇందుకోసం ముక్లెడ్ భార్యతో కలసి కొన్ని ప్రార్థనలు జరుపవలసిన అవసరం వున్నదని ఆ వైద్యుడు చెప్పాడు. అయితే వైద్యుడు, తన భార్య కలుసుకోవడం తరచుగా జరుగుతుండడంతో అనుమానించిన ముక్లెడ్, వారిద్దరూ ఒకే ప్రక్కపై పరుండడం చూసి, ఆవేశంతో ఆ వైద్యుడిని హత్యచేశాడు.

నేడే ప్రారంభం

శ్రీ కనకదుర్గా గార్డెన్‌బార్

ఏలూరు రోడ్ - విజయవాడ ఫోన్ : 74639

విశాలమైన గార్డెన్, విలాస వినోదానికి, ఆనందానికి అనువైనది. పలురకముల బ్రాంది, విస్కీ, బీరు, పరిశుభ్రమైన మాంసాహారములు సప్లయి చేయబడును.

ఇట్లు,

శ్రీ కనక దుర్గా గార్డెన్ హోటల్.

లోకసభలో శ్రీ మురార్జీ బెదరింపు

సి. బి. ఐ. నివేదిక అందజేయకపోతే సత్యాగ్రహం చేయగలమని హెచ్చరిక



"రచయిత్రుల సభలు జరుగతాయటగా, తప్పకుండా వెళ్ళాలి. అసలు ఆడవారు ఎంతమందో, ఆడ రచనలు చేసే మగవారు ఎంతమందో లెక్కవెయ్యాలి!"

తుల్‌మోహన్‌ను తొలగించాలన్న తీర్మానాలపై చర్చకు స్పీకర్ శ్రీ ఢిల్లాన్ అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—లోకసభలో దిగుమతి లైసెన్సుల కుంభకోణం కేసుపై సమస్యా ప్రతిపత్తికి, కాంగ్రెసు సభ్యులకు మధ్య రెండు వారాలుగా కొనసాగుతున్న పార్లమెంటరీ పోరాటం ఈ కేసు గురించి దర్యాప్తు జరిపిన సి.బి.ఐ సమగ్ర నివేదికను సభ్యులకు ప్రభుత్వం అందజేయకపోతే "సభలోనే శాంత సత్యాగ్రహం" చేయగలనని సంస్థా కాంగ్రెసు నాయకుడు, మాజీ ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ బెదరింపడంతో నేడు కొత్త పట్టాన్ని చేరింది.

శ్రీ దేశాయ్ మామూలుగా వెనుక బెంచీలో ప్రశాంతంగా కూర్చుంటూ వుండే వారు. ఆయన నేడు ప్రతిపక్షం ముందు బెంచీలో ఆసీనులై వారు.

శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ ఇటి హెచ్చరిక చేయగా, కాంగ్రెసు సభ్యుల మరింత పట్టుదలచూపుతూ బెదరింపులకు ప్రభుత్వం లొంగరాదని కోరారు.

సి. బి. ఐ. నివేదికకోసం ప్రతిపక్ష సభ్యులు మంకుపట్టు పట్టడంతో ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య పరస్పర నిందారోపణలతో నేడు కొనసాగిన తీవ్ర చర్చలో మరొక ఆశ్చర్యకరమైన పరిణామం కూడా సంభవించింది.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ షమీమ్ అహమ్మద్ షమీమ్ మాట్లాడుతూ, సి.బి.ఐ సమగ్ర నివేదిక తన వద్ద కలదని సభ వారికి తెలియజేశారు.

అది నిజమైనదేనని ప్రమాణపూర్వకంగా ప్రకటించి, సభవారికి అందజేయడానికి తాను సదా సిద్ధంగా వున్నానని కూడా ఆయన స్పీకర్‌కు చెప్పారు.

శ్రీ షమీమ్ తన ప్రకటన చేసిన తర్వాత తన స్థానంలో కూర్చొనబోయేముందు "సి. బి. ఐ. నివేదిక నకలును సభ్యులకు సర్క్యులేట్ చేస్తాను" అని చెప్పినట్టుగా గందరగోళం మధ్య వినిపించింది.

ఈ కుంభకోణం కేసులో ముఖ్యమైన నిందితుడుగావున్న పార్లమెంటు సభ్యుడు శ్రీ తుల్‌మోహన్‌రామ్‌ను లోకసభ సభ్యత్వంనుంచి తొలగించాలని కోరుతూ ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించగోరిన పెక్కు తీర్మానాలకు స్పీకర్ అనుమతి ఇచ్చారు.

అయితే, ఈ తీర్మానాలపై చర్చకు స్పీకర్ ఇంకా తేదీ నిర్ణయం చేయలేదు.

రాజ సభలో చర్చకు ప్రభుత్వం అంగీకారం

అత్యంత వివాదగ్రస్తమైన విషయంగా రూపొందిన దిగుమతి లైసెన్సుల కుంభకోణంపైపార్లమెంట్‌లో ప్రతిపక్షానికి, ప్రభుత్వ పక్షానికి మధ్య జరుగుతున్న వాదోపవాదాలు నేడు తీవ్రమైన పోరాటం రూపాన్ని దాల్చినవి. పార్లమెంట్ ఎగువ సభ కూడా నేడు ఈ పోరాటంలో చేరింది.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ బిరేన్‌ఘోష్ ఈ వ్యవహారాన్ని గురించి ప్రస్తావించడానికి ప్రయత్నించినప్పుడు దాన్ని గురించి చర్చ జరపడానికి ప్రభుత్వం తన అంగీకారాన్ని తెలియజేసింది.

లోకసభలో మాజీ ఉపప్రధాని శ్రీమురార్జీ దేశాయ్ రంగంలో ప్రవేశించి, సభాధ్యక్షుడు రూలింగ్‌ను అనుసరించి సి.బి.ఐ. నివేదికను సభ వారికి ప్రభుత్వం అందజేయకపోతే "సభలో సత్యాగ్రహం చేయడం తప్ప" ప్రతిపక్షానికి మార్గాంతరం లేదని హెచ్చరిక చేయడంతో ఈ వివాదం మరింత ఉధృతరూపాన్ని పొందింది.

ఈ సమస్యపై 75 నిమిషాలసేపు చర్చ జరిగిన పిమ్మట స్పీకర్ తొక్కిసలాటను చేసికొని మాట్లాడుతూ, తన నిర్ణయాన్ని రేపు ప్రకటించగలనని తెలియజేశారు. ఆ తర్వాత సమావేశాన్ని భోజన విరామ సమయానికి వాయిదా వేశారు.

శ్రీ దేశాయ్ హెచ్చరికను కాంగ్రెసు సభ్యులు గట్టిగా ప్రతిఘటించారు. ఈ విషయంలో రాగల "బెదరింపులను, ఒత్తిడులను" సభలోనేగాక, బయటకూడా తీవ్రంగా ఎదుర్కొనగలమని వారు ప్రకటించారు.

కాంగ్రెసు వక్త శ్రీ సి. ఎం. స్టీఫెన్ ప్రధానంగా మాట్లాడుతూ, నిజమైన వివాదాలను చర్చలద్వారా పరిష్కరించుకోనడానికి బదులు ప్రతిపక్షం బెదరింపులకు దిగడం విచారకరమని చెప్పారు.

ఉభయ పక్షాలు సి.బి.ఐ. నివేదికను సభ వారికి అందజేసే విషయంలో అనుసరించాలంగా, ప్రతిష్టాత్మకంగా తమ తమ వాదనలను బలపరుచుకోనడానికి స్పీకర్ విన్నవిస్తూ ఇచ్చిన రూలింగ్‌లోని పేర్కొన్న భాగాలను ఉపహరించాయి.

ప్రభుత్వం ఈ విషయంలో సభను విశ్వాసంలోకి తీసికొనగలమని లోగడ హామీలు ఇచ్చినప్పటికీ సి.బి.ఐ. నివేదికను సభవారికి సమర్పించడానికి పట్టుపట్టడం అంగీకరించడమేనని శ్రీ దేశాయ్ వాదించారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సి. బి. ఐ నివేదికను అందజేయడాన్ని చేర్చడం జరగలేదని శ్రీ స్టీఫెన్ ప్రతివాదం చేశారు.

ప్రతిపక్ష నాయకులందరు సి. బి. ఐ. నివేదికకోసం అడుగుల దీక్ష వహించారు. పోర్చుగీసు నాయకుడు శ్రీ త్యోతిర్మయి ఇస్తు మాట్లాడుతూ, ఛార్జిషీట్‌ను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, సి బి ఐ. నివేదిక విషయంలో సెక్రటేరియట్ స్థాయిలో లోపాలు జరిగినదని అనుమానించడానికి గట్టి కారణాలు కనిపించాయని చెప్పారు.

ఈ కేసులో ఆరోపించిన విధంగా శ్రీ తుల్ మోహన్‌రామ్, శ్రీ తోగేంద్ర ఝా సంతకాలను ఫోర్జరీ చేయడానికి పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌కు ఎందుకు వెళ్ళవలసి వచ్చిందో కారణం కనిపించడం లేదని ఆయన అన్నారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా శ్రీ మధు దండావతే, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా "సత్యాగ్రహం" కోసం వైతిక

మిగతా 2 వ పేజీలో

ఇండో—పాక్ వాణిజ్య ఒడంబడికపై ఇండియా వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ వై. టి. షా, పాకిస్తాన్ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎజాజ్ అహమ్మద్ నాయక్‌లు సంతకాలు చేస్తున్నప్పటి ఫొటో

ఇండియా, తూర్పుజర్మనీ వాణిజ్యాభివృద్ధి

1980 నాటికి రెట్టింపుచేయాలని నిశ్చయించినట్లు సంయుక్త ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 3—ఇండియా, తూర్పు జర్మనీలు ప్రస్తుతం చేస్తున్న వాణిజ్యం స్థాయిని 1980 నాటికి రెట్టింపు చేయాలని నిశ్చయించాయి. ప్రస్తుతం సంవత్సరానికి 64 కోట్ల రూపాయల విలువైన వాణిజ్యం ఉభయదేశాల మధ్య జరుగుతున్నది.

1975 లో పూర్తయ్యే కొత్త దీర్ఘకాలిక ఒప్పందం పైలక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొంటుందని నేడిక్కడ విడుదలైనఇండో-తూర్పు జర్మనీ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

తూర్పు జర్మనీ ప్రధాని హార్స్ సింధర్మన్ అయిదు రోజుల అధికార పర్యటన పూర్తయిన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది.

ఈ నెల మొదటి తేదీన ఉభయదేశాల మధ్య సంతకాలు జరిగిన ఒప్పందంమేరకు ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహకారానికి సంబంధించి సంయుక్త సంఘాన్ని నెలకొల్పుతారు. కమిషన్ మొదటి సమావేశం వచ్చే సంవత్సరం జరుగుతుంది.

ఉపఖండంలో సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి ఇండియా తీసుకుంటున్న చొరవను సింధర్మన్ అభినందించారు. పొరుగువారితో సత్సంబంధాలు, శాంతి నెలకొల్పడానికి సిమ్లా ఒప్పందం గట్టి పునాది అని ఉభయ నాయకులు అంగీకరించారు.

ఈ విషయంలో ఇండియాకు తూర్పు జర్మనీ అందజేసినమద్దతుకు ప్రధాని శ్రీమతి గాంధీ అభినందనలు తెలిపారు.

హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచాలన్న సూత్రానికి ఇద్దరు నాయకులు మద్దతు ప్రకటించారు. ఆ ప్రాంతంలో అన్ని సైనిక సావరాలు రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. డిగోగార్షియా స్థావరాన్ని బలిష్టంచేసే తన్నలను గర్హించారు.

అభివృద్ధి, సహకారం, ఆసియాలో శాంతి తదితర సమస్యలపై అన్ని దేశాలు పరస్పర సహకరించుకోవాలన్న విషయానికి ఇద్దరు నాయకులు ప్రాధాన్యత ఇస్తున్నట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

"సహేతుకమైన కోర్కెలు తీర్చడానికి సంసిద్ధం"

సమ్మె యత్నాన్ని విరమించాలని విద్యుచ్ఛక్తి సిబ్బందికి మంత్రి శ్రీ జి. రాజారాం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 3—సమ్మెకు పూనుకోవలసిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం నేడు విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికులకు విజ్ఞప్తిచేశారు. కార్మికుల హేతుబద్ధమైన కోర్కెలను తీర్చడానికి విద్యుచ్ఛక్తి బోర్డు సంస్థగా వున్నదని ఆయన హామీ ఇచ్చారు.

ఉద్యోగుల కోర్కెల విషయంలోను, విరవధిక సమ్మెకు వారు ఇచ్చిన నోటీసు విషయంలోను బోర్డు చైర్మన్ శ్రీ నార్ల రాఘవులుతో చర్చలు జరిపిన పిమ్మట మంత్రి ఈ విజ్ఞప్తి చేశారు.

కార్మికులు, వారి నాయకులు దూరదృష్టితో ఆలోచించగలరన్న ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

ఇటీవల తాను బెంగుళూరు వెళ్ళినపుడు 780 మెగావాట్ల ఉత్పాదక శక్తితో వున్న కర్ణాటక విద్యుచ్ఛక్తి బోర్డులో 24 వేలమంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నట్టు చెప్పారని. 668 మెగావాట్ల ఉత్పాదక శక్తితో వున్న ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డులో 56 వేలమంది ఉద్యోగులు పనిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

సమ్మె నోటీసు ఉపసంహరించుకుంటే బోర్డు కార్మికుల న్యాయమైన కోర్కెలు నన్నింటిని పరిశీలించగలదని మంత్రి శ్రీ రాజారాం హామీ ఇస్తూ, ప్రస్తుత పరిస్థితులలో సమ్మెకు పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు. వారు సమ్మెనోటీసు ఉపసంహరించుకుంటే, చర్చలు కొనసాగించి, అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కారం చేసుకొనవలసిందిగా తాను బోర్డుకు సలహా ఇవ్వగలనని శ్రీ రాజారాం పేర్కొన్నారు.

అయితే సమ్మె నోటీసు ఉపసంహరించుకొనినంతకాలం, ముఖ్యంగా విద్యుచ్ఛక్తి సరఫరా అత్యవసర సర్వీసు అయినందువల్ల ప్రభుత్వం పరిస్థితి చాల సున్నితంగా వుంటుందని ఆయన చెప్పారు.

ఒకవేళ సమ్మె జరిగితే ఎటువంటి పరిస్థితినైనా తట్టుకొనడానికి ప్రభుత్వం అవసరమైన అన్నివర్గాలు తీసుకొంటున్నదని మంత్రి చెప్పారు.

సమ్మెవల్ల ఎటువంటి ఇబ్బంది అయినా కలిగితే దానిని భరించవలసిందని ఆయన విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తిచేశారు.

నెలకు వంద రూపాయల చొప్పున జీతాన్నికలిగి ఇవ్వాలని కార్మికులు ప్రధానంగా కోరుతున్నారు. బోర్డు ఈ కోర్కెను తిరస్కరించింది.

చక్కెర ఎగుమతుల తీరు : రాజ్యసభలో మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3—ప్రపంచ మార్కెట్టులో పంచదార గిరాకీ పెరిగిందని, వివిధ దేశాలలో చేసిన పట్టా వ్యాపారం ఫలితంగా గణనీయమైన లాభాలు గడించినట్టు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. డి. పూరి చేసిన ఆరోపణను ఆయన త్రోసిపుచ్చారు

అంతర్జాతీయ మార్కెట్‌లో వున్న ధర కంటె తక్కువ వెలపై టన్నుకు 20 రూపాయల చొప్పున కొన్ని పరిమాణం దేశానికి 90 కోట్ల రూపాయల మేరకు నష్టంవాటిల్లిందని శ్రీ పూరి ఆరోపించారు.

పెండర్లు పిలిచి, టెండరులు జారీచేసిన పిదపనే విక్రయించడం జరిగిందని, వచ్చిన ధరలలో పెచ్చు ధరకే సరకు ప్రభుత్వ వాణిజ్య సంస్థ విక్రయించిందని మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ వివరించారు.

లండన్ మార్కెట్‌లో పంచదార టన్ను ధర 250 నుంచి 290 పౌండ్లు వుండగా, మనకు 295 నుంచి 330 స్టెర్లింగుల ధర లభించిందని. ఈ బేరంపై సరకు విడుదల వచ్చే సంవత్సరం మే, జూన్ నెలలో జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఇంతవరకు లక్ష టన్నుల పంచదారపై పట్టా వ్యాపారం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

దేశంలో సూపర్ ఫైన్ పంచదార ఉత్పత్తి లేదని, దీని ధర టన్ను 800 స్టెర్లింగులని శ్రీ ఛటోపాధ్యాయ తెలియచేశారు.

రాష్ట్రంలో బంజరు భూముల పంపిణీ నెలాఖరుకు పూర్తి

రాయ్‌గిర్‌లో శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3—రాష్ట్రంలో మిగులుగా వున్నట్టి బంజరు భూములు పంపిణీ ఈ సంవత్సరాంతానికి పూర్తి చేయడం జరుగుతుంది

నల్గొండజిల్లా బోనగిరి తాలూకా రాయగిరిలో 1.15 లక్షల వ్యయంతో నిర్మించిన లక్షిత నీటి సరఫరా పథకానికి విస్తృత ప్రారంభోత్సవం చేస్తూ సహకార, గనులు, వ్యవసాయ పరిశ్రమల మంత్రి శ్రీ పి. పురుషోత్తమరెడ్డి ఈ విషయం వెల్లడించారు. బోనగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. నరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

జనవరి ఒకటి నుంచి మా సంస్కరణల అమలు ప్రారంభించేలోగా, బంజరు భూముల పంపిణీని నిర్ణయించిన వ్యవధిలో పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు హామీ ఇచ్చిందని శ్రీ పురుషోత్తమరెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలో లభ్యమైన 18 లక్షల ఎకరాలలో 13 లక్షల ఎకరాల బంజరును పంపిణీ చేయడం ఇప్పటికే పూర్తి అయిందని. మిగతా ఐదు లక్షల ఎకరాలను డిసెంబరు మాసాంతానికి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో పరిశ్రమలను, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి అమలు జరుపుతున్న వివిధ పథకాల అమలులో స్థానిక అధికారులతో సహకరించాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

చెకోస్లోవాకియా ప్రధాని నేడే హైదరాబాదు రాక

హైదరాబాదు, డిసెంబరు 3— చెకోస్లోవాకియా ప్రధాన మంత్రి లాడిస్లావ్ అడమెక్ ఐదు స్ట్రాటోక్రూజర్ రేపు మధ్యాహ్నం 2.35 గంటలకు వస్తారు. 4.45 గంటలకు ముదాను బయలుదేరి వెడతారు.

ఆయన ఇక్కడివున్న కొద్ది సమయంలో రామచంద్రపురంలోని భారత్ హెవీ ఎల్క్ట్రికల్స్‌ను సందర్శిస్తారు.

పార్లమెంటు విశేషాలు

రాజకీయ నాయకులకు స్విస్‌బ్యాంకులలోడిపాజిట్స్

న్యూఢిల్లీ, డిసెంబరు 3—పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులైన కొందరికి స్విట్జర్లాండ్‌కు చెందిన బ్యాంకులలో విదేశ మారకద్రవ్యం నిధులువుంటూ వుండవచ్చునని ఆర్థికశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రకటించారు.

విదేశ మారకద్రవ్యం అక్రమ వినియోగంపై వచ్చిన పెక్కు ఆరోపణల ప్రశ్నలకు సమాధానమిస్తూ అలా అన్నారు.

కొందరు పారిశ్రామికవేత్తలపై అలాంటి ఆరోపణలు కలవని, ప్రభుత్వం వారి ఆకౌంట్స్ తెలుసుకోవడానికి ప్రయత్నించిందని, అయితే ఆ బ్యాంకులు లావాదేవీలను బహిరంగ్యంగా వుంచినందువల్ల తెలుసుకోవడం సాధ్యంకాలేదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

సినిమాల స్మగ్లింగ్

1973 ద్వితీయార్థం ఈ సంవత్సరం ప్రథమార్థంలో ఇండియానుంచి విదేశాలకు అక్రమంగా రవాణాఅవుతున్న భారతీయ చిత్రాలను స్వాధీనం చేసుకొనినట్టు, వాటి విలువ మొత్తం 5 లక్షల 25 వేల రూపాయలని ఆయన పేర్కొన్నారు.

1973 లో ద్వితీయార్థంలో పట్టుబడిన చిత్రాల విలువ 3 లక్షల 73 వేలని. ఈ సంవత్సరం ప్రథమార్థంలో స్వాధీనం చేసుకొన్న చిత్రాల విలువ లక్ష 52 వేలని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఆదాయం పన్ను శాఖచే మాజీ జడ్జి ఇలు సోదా

కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ జె. ఏ. మిట్టర్ ఇలను ఆదాయం పన్ను శాఖ అధికారులు కలకత్తాలో ఆగస్టు 30 వ తేదీన సోదాచేసినట్టు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రకటించారు.

స్మగ్లింగ్ నిరోధక చర్యలు

సముద్రాలపై స్మగ్లర్స్‌ను నిరోధించడానికి ప్రభుత్వానికి కనీసం వంద స్పీడ్ బోట్స్ అవసరమని కూడా ఆయన తెలియచేశారు

20 పడవల కోసం వార్వే దేశానికి ఆర్డర్లు ఇచ్చినట్టు. మిగిలినవాటిని దేశంలోనే నిర్మించనున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

బ్రిస్‌బేన్ క్రికెట్ టెస్ట్

288 పరుగులకు ఆస్ట్రేలియా డిక్లేర్

బ్రిస్‌బేన్, డిసెంబరు 3— ఇంగ్లండుతో ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో ఆస్ట్రేలియా నేడు నాలుగవ రోజు లంచ్‌వద్ద ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లకు 288 పరుగులకు డిక్లేర్ చేసింది.

ఇంగ్లండ్ విజయం సాధించడానికి 388 పరుగులు చేయవలసి వుంది.

మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 309 పరుగులు. ఇంగ్లండ్ 263 పరుగులు.

నేడు అయిదుగంటల సమయానికి వికెట్ నష్టపోకుండా ఏడు పరుగులు చేసింది.

కర్ణాటక ప్రభుత్వం పెయ్యి మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి అయిదు పవర్ టెస్ట్ కేంద్రాలను నిర్మించడానికి సంకల్పించినట్టు మైసూరు వార్త.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్య

ఆంధ్రప్రాంతంలో పెక్కు చోట్ల విద్యార్థుల సమ్మె, ప్రదర్శనలు

విజయవాడలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 3— విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం సత్వరం జరగాలని కోరుతూ నేడు పట్టణంలోని అన్ని కళాశాలల విద్యార్థులు సమ్మె జరిపారు.

విద్యార్థులు "విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్రుల హక్కు" అని నినాదాలుచేస్తూ పుర వీధులగుండా ఊరేగారు.

స్థానిక ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులపై చుట్టుగుంట సమీపంలో పోలీసులు లాఠీచార్జిచేసి 11 మంది విద్యార్థులను అరెస్టు చేశారని విద్యార్థి నాయకులు శ్రీ యస్. ఫ్రాన్సిస్. శ్రీ కె. హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

గుడివాడ

గుడివాడ, డిసెంబర్ 3—విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సత్వరం చేపట్టాలని కోరుతూ స్థానిక కళాశాలలు, హైస్కూళ్ళు, ప్రైవేటు విద్యాసంస్థలలోని విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఎ. ఎన్. ఆర్. కాలేజి నుంచి పెద్ద ప్రదర్శన జరిపారు.

ముదినేపల్లి, పామర్రు, విడుమోలు, గుడ్లవల్లేరు పెంట్రపగడ, చాటపల్లి, పాలపర్రు తదితర ప్రాంతాలలోని విద్యా సంస్థలలో కూడా సమ్మె జరిగినట్టు వార్తలు అందాయి

విజయపురి

హిల్‌కాలనీ, డిసెంబరు 3—స్థానిక అన్ని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు నేడు తరగతులు బహిష్కరించి, ప్రదర్శన జరిపారు.విశాఖలో వెంటనే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభించాలని కోరుతూ వారు ఈ సమ్మె జరిపారు. పాఠులు కూడా మూసివేయడంతో వ్యాపారం స్తంభించిపోయింది.

విద్యార్థులు, వర్తకులతో పౌరులు సహకరించారు.

భీమవరంలో వెయ్యిమంది విద్యార్థుల ప్రదర్శన

భీమవరం డిసెంబరు 3—విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యంచేస్తున్నందుకు నిరసనగా స్థానిక ఆర్. డి. ఆర్. ఎస్. కాలేజి, కె. వి. ఎస్. కాలేజీలకు చెందిన వెయ్యిమంది విద్యార్థులు విస్తృత తరగతులు బహిష్కరించారు

విద్యార్థులు పట్టణమంతా ప్రదర్శన జరిపి, ఇతర విద్యా సంస్థలను కూడా మూయించారు.

పొన్నూరు, నిడుబ్రోలులలో

నిడుబ్రోలు, డిసెంబర్ 3— విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని పురస్కరించుకొని పొన్నూరు, నిడుబ్రోలులలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులనుంచి హైస్కూలు, కాలేజి విద్యార్థులు వరకు "హెచ్చరిక దినం" పాటించి అన్ని తరగతులను బహిష్కరించి, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వెంటనే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని నినాదాలుచేస్తూ ఊరేగింపు జరిపారు.

కాకినాడలో

కాకినాడ, డిసెంబర్ 3—విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం సత్వరం చేపట్టాలని కోరుతూ, ఇక్కడ విద్యార్థులందరు తరగతులకు గైర్హాజరయారు. పాలిటెక్నిక్‌తో సహా స్థానిక కళాశాలల విద్యార్థి సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులు నిన్న ఇక్కడ సమావేశమై పి. ఆర్ ప్రభుత్వ కళాశాలలో పి. జి. కోర్సులు ప్రారంభించాలని కోరుతూ రేపటినుంచి నిరవధికసమ్మె జరపాలని నిశ్చయించారు.

ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి కాకినాడ రానున్న సందర్భంగా అయినకు వినతిపత్రం సమర్పించాలని కూడా సమావేశం నిర్ణయించింది.

శ్రీ టి విజయకుమార్ రెడ్డి అధ్యక్షులు, మహమ్మద్ ఖాన్ కార్యదర్శి, శ్రీ దేవియల్ దివాకర్ సహాయకార్యదర్శి, శ్రీ పి. ఎస్. జగన్నాథరావు కన్వీనరుగా కార్యాచరణ కమిటీ ఏర్పడింది

స్థానిక ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హనుమంతరావు ప్రకటనచేస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సత్వరంనిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని కోరారు. తమ కళాశాలలో స్టూడెంట్ సమస్య విషయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కూడా కోరారు.

బంపరు విద్యార్థుల సమ్మె

బంపరు, డిసెంబరు 3—ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమాన్ని పునరుద్ధరించమని స్థానిక విద్యార్థులు తమ కళాశాలలు, హిందూ కాలేజి, ఆంధ్ర జాతీయ కళాశాల, సోబుల్ కాలేజి, లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు నేడు ఒక రోజు సమ్మె చేశారు.

హైస్కూలు, మిడిల్ స్కూల్ విద్యార్థులు కూడా సమ్మెలో పాల్గొన్నారు.

ఇటీవల ఇక్కడ అంతర్ విశ్వవిద్యాలయాలు, కాలేజీల విద్యార్థి ప్రతినిధుల సమావేశమై తీసుకున్న నిర్ణయంమేరకు నేడు సమ్మె జరిగింది.

చీరాలలో విద్యార్థుల ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, డిసెంబరు 3— స్థానిక రెండు కళాశాలలు, వి. ఆర్. ఎస్., వై. ఆర్. ఎన్. కాలేజీ, వై.ఎ. గవర్నమెంటు ఉమన్ కాలేజి) మూడు మునిసిపల్ హైస్కూళ్ళ విద్యార్థులు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతూ నేడు తరగతులకు గైర్హాజరై పుర వీధులలో ఊరేగింపు జరిపారు

ఒంగోలు

ఒంగోలు, డిసెంబరు 3—విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పనులు వెంటనే చేపట్టాలనికోరుతూ స్థానిక కాలేజీలు, స్కూల్స్ విద్యార్థులు నేడు సమ్మెచేసి, ప్రదర్శన జరిపారు విద్యార్థి నాయకులు శ్రీ టి. హరిబాబు శ్రీ ఎం. కృష్ణారావు కలెక్టరు పి. ఎ. శ్రీ డి. సుబ్బరాజుకు వినతిపత్రం సమర్పించారు.

ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించి తగిన ఉత్తర్వులు కేంద్రం ఇవ్వడంలో ఏపరమయ్యే ఏకంలో సమ్మె విరవధికంగా జరుగగలదని విద్యార్థి నాయకులు హెచ్చరించారు.

తర్వాతవారు "విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు" అంటూ నినాదాలు చేస్తూ పట్టణమంతా ఊరేగింపు జరిపారు.

రాజమండ్రిలో విద్యార్థులసమ్మె

రాజమండ్రి, డిసెంబరు 3 — పట్టణంలోని కళాశాల, పాఠశాల విద్యార్థులందరు విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలని కోరుతూ నేడు తరగతులకు గైర్హాజరయారు.

అమలాపురంలో

అమలాపురం, డిసెంబరు 3 — విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యానికి నిరసనగా, ఇక్కడ ఎస్. కె. బి. ఆర్. కళాశాల విద్యార్థులలో అధిక భాగం తరగతులకు గైర్హాజరయ్యారు. డిగ్రీ, ఇంటర్మీడియెట్ తరగతులకు చెందిన 3400 మందిలోను 720 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. ఎస్. రామారావు తెలిపారు.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇతర ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

గుంటూరులో విద్యార్థుల సమ్మె

హిందూ కళాశాలవద్ద లాఠీచార్జి చేశారని పోలీసులపై ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంట

1974 డిసెంబర్ 4 బుధవారం	1974 డిసెంబర్ 5 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బహు పంచమి: మధ్యా 12-19 పుష్యమి: ఉ॥ 10-12 వర్జ్యం: రా॥ 10-09 నుంచి 11-41 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బహు షష్ఠి: ఉ॥ 10-00 ఆశ్లేష: ఉ॥ 8-35 వర్జ్యం: రా॥ 7-45 నుంచి 9-14 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

తిరిగి ఆందోళన

సందేహం లేదు—విశాఖ ఉక్కుఫ్యాక్టరీ విషయంలో కేంద్రం అర్థరహితమైన జాప్యం చేస్తున్నది; అనవసరమైన సందేహాలు రేకెత్తిస్తున్నది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి విశాఖపట్నం అన్ని విధాల అనువైనదని ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం— ఏ విధమైన ప్రాంతీయతత్వాన్ని, లేదా పక్షపాతాన్ని ఆపాదించడానికి వీలు లేని విదేశీ నిపుణుల బృందం—సిఫారసుచేసిన తరువాత కూడా విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అంగీకరించడానికి కేంద్రం మీనమేషాలు లెక్కపెట్టింది.

తత్ఫలితంగా రాష్ట్రంలో తీవ్రమైన అనుమానాలు బయలుదేరి, అవి అలజడిగాను, ఆందోళనగాను మారాయి. ఆ సందర్భంలో కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించడంలో చేసిన తాత్సారంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మాండమైన ఉద్యమమే చెలరేగింది. సహజంగా అన్ని ఉద్యమాలలోవలెనే దీనిలోకూడా విద్యార్థులే అగ్రశ్రేణిలో నిలబడ్డారు; కొందరు ఆత్మబలిదానంకూడా చేశారు.

ఎట్టకేలకు విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. అయితే, అది ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సిఫారసుచేసిన సమగ్రమైన ఫ్యాక్టరీ కాదు. అయినా, ఏదో ఒక రూపంలో ఉక్కు ఫ్యాక్టరీ వస్తున్నందుకు ఆంధ్రులు ఆనందించారు. ప్రధాని ఇందిరా గాంధీ 1971 లో ఉక్కు ఫ్యాక్టరీకి స్వయంగా శంకుస్థాపన కూడా చేశారు.

కాని, అప్పటినుంచి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం త్వరితంగా సాగడం లేదు; నత్తనడకగా సాగుతున్నది. పైగా మన విశాఖ ఉక్కుఫ్యాక్టరీతోపాటు శంకుస్థాపన జరిగిన సేలం ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం త్వరితగతిని సాగిపోతున్నది. మన ఫ్యాక్టరీ నిర్మాణం ఇంతలో జరగబోదనికూడా అమధ్య వార్తలు రావడంతో రాష్ట్ర ప్రజానీకంలో మరింతగా ఆందోళన బయలుదేరింది. రాష్ట్రంనుంచి కొందరు ప్రముఖులు, కొన్ని ప్రతినిధివర్గాలుకూడా కేంద్రం వద్దకు ఈ విషయంలో రాయబారం వెళ్ళడం జరిగింది. అయితే, వచ్చిన జవాబు అంత సంతృప్తికరంగా లేదు.

అందువల్ల, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని త్వరితగతిని కొనసాగించాలని కోరుతూ ఆంధ్ర ప్రాంతంలోని విద్యార్థులు ప్రస్తుతం ఆందోళనచేస్తున్నారు; నిన్న పాఠశాలలకు, కళాశాలలకు కూడా వెళ్ళలేదు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కేంద్రం ఖరీ ఆందోళనకరంగానే వున్నప్పటికీ, పరీక్షల సీజను సమీపిస్తున్నందువల్ల ఈ సమయంలో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళడం చీటికీమాటికీ మానివేస్తే అందువల్ల హెచ్చుగా నష్టపడేది వారే.

కడచిన సంవత్సరారంభంలో రాజకీయాందోళనలలో పాల్గొనడంవల్ల మన విద్యార్థుల చదువుకు అంతరాయం కలిగింది. అప్పట్లో తిన్న దెబ్బనుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో తిరిగి ఆందోళనోద్యమాలలో పాల్గొనడం వారికి శ్రేయస్కరం కాదు.

ఈ సమస్యను రాజకీయస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళాలి. కేంద్రంపై గట్టిగా పత్తిడి తీసుకురావాలి.

ఆంధ్ర విద్యార్థులు ఈ సమస్యపై తాము సాగిస్తున్న ఆందోళనవల్ల ప్రభుత్వం దృష్టిని, ప్రజల దృష్టిని దానిపైకి మరల్చగలిగారు. అందువల్ల, ఈ సమస్యా పరిష్కారదాయకతను వారు ఇక రాష్ట్రప్రభుత్వానికి, రాజకీయనాయకులకు విడిచిపుచ్చి, త్వరలో జరగనున్న సాంవత్సరిక పరీక్షల దృష్ట్యా తమ శక్తి యుక్తులను చదువులపైన కేంద్రీకరించడం వారికే ప్రయోజనదాయకం కాగలదు.

ఇండో-చెక్ సహకారం

బుధవారంనాడు ఐదుఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 2—ఇండో-చెక్ ఆర్థిక సహకారానికి నూతన రూపాన్ని ఇచ్చే ఐదు ముఖ్యమైన ఒప్పందాలపై బుధవారంనాడు ఇక్కడ సంతకాలు జరుగుతాయి. వీటిలో దిగ్విజయ బాబ్జ్యం, చెల్లింపుల ఒప్పందం, రెండు దేశాల ప్రధానికి సంప్రదింపుల మధ్య సహకారానికి ఉద్దేశించిన ఒప్పందం వున్నాయి.

చెకోస్లొవాకియా ప్రధాన మంత్రి డాక్టర్ స్ట్రౌగల్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలు నేడు పంద నిమిషాలపాటు అరిపిన చర్చలలో ఈ ఒప్పందాలను ఖరారు చేశారు.

మిగతా మూడు ఒప్పందాలు: జాయింట్ ఇండో-చెక్ కమిటీ ఐదవ సమావేశం గురించిన ఒప్పందం, గత సంవత్సరం సోవియెట్ యూనియన్‌తో ఇండియా చేసుకున్నఒప్పందం పద్ధతిలో కాన్సులేట్‌లఏర్పాటుపై ఒక ఒప్పందం, టెలివిజన్ రేడియో రంగాలలో సహకారంపై ఒప్పందం.

సాంస్కృతిక ఒప్పందంపై గురించి కూడా ప్రాథమికచర్చలు జరిగాయి. అయితే దీనికి తుదిరూపం యివ్వడం, సంతకాలు చేయడం కొంతకాలం తర్వాత ప్రాగ్‌లో జరుగుతుంది.

ఈ చర్చలలో పాల్గొన్న ప్రధాని మంత్రి శ్రీ డి. పి. ధార్ రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు, సమావేశంలో సమీక్షించినట్టు తెలియజేశారు. అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో ఏర్పడిన సంక్షోభం, వివిధ వస్తువులు, ముఖ్యంగా పెట్రోలు ధరలు అమితంగా పెరిగిపోవడం గురించి చర్చలు జరిగినట్టు ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, చెక్ ప్రధాని డాక్టర్ స్ట్రౌగల్ కొంతసేపు అధికారుల తోడ్పాటు లేకుండా చర్చలు జరిపారు. ఆ తర్వాత పూర్తి ప్రతినిధివర్గ స్థాయిలో చర్చలు జరిగాయి ఇద్దరు ప్రధానుల మధ్య ఇక ఎట్టి లాంఛనపూర్వకమైన చర్చలు జరగవు. మంత్రులు, అధికారులు దూరం చర్చలు కొనసాగిస్తారు.

చెక్ ప్రధానికి శ్రీమతి గాంధి విందు

చెక్ ప్రధాని డాక్టర్ ఆలోమిర్ స్ట్రౌగల్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి రాత్రి విందు ఇచ్చారు.

ఈ సందర్భంగా శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, ఆర్థిక సహకారం, రాజకీయ సుస్థిర తలపట్లనే ఉపఖండంలోని దేశాల మధ్య సంబంధాలు ఎటిష్టం కాగలవన్న ఇండియా ఆకాంక్షను వ్యక్తం చేశారు.

కమ్యూనికేషన్ సంబంధాలు, వాణిజ్య పునరుద్ధరణ వంటి పరిమితమైన ఒప్పందాలను ఈ దృష్టితోనే చేసుకోవడం జరిగిందని ఆమె చెప్పారు.

చెక్ ప్రధాని డాక్టర్ స్ట్రౌగోతమ సమాధానంలో ఇండియా "అప్రమత్తతే విదేశాంగ విధానాన్ని' ప్రశంసించారు. ఈ విధానం వల్ల అంతర్జాతీయంగా ఇండియా ప్రతిష్ఠ ఇనుమడించిందని చెక్ ప్రధాని చెప్పారు.

ఉపఖండంలో దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడడానికి ఇండియా చేస్తున్న కృషిని తమ దేశం అవగాహనలోను, సానుభూతిలోను గమనిస్తున్నదని. ఈ కృషి సఫలం కావాలని ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

ఇండియా, చెకోస్లొవాకియా ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపట్ల శ్రీమతి గాంధి, డాక్టర్ స్ట్రౌగల్ ఉభయులు సంతృప్తి వ్యక్తం చేశారు

అడిస్ అబాబాలో బాంబు పేలుళ్ళు

పలువురి మృతి

అడిస్ అబాబా, డిసెంబరు 2 — టౌన్ హాలులోను, చెర్చహోటల్‌లోను నేడు రెండు పెద్ద బాంబు పేలుళ్ళు జరిగినట్టు. "పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్టు ఇథియోపియారేడియో తెలియజేసింది.

దేశాన్ని విభజించాలని కోరే శక్తులు గందరగోళాన్ని, అల్లర్లను సృష్టించడానికి ఇలాంటిదుర్యత్నం పాల్పడుతున్నట్టు రేడియో ప్రసారంచేసిన ప్రభుత్వ ప్రకటనలో అరోపించారు.

పెద్దఎత్తున కాల్పులు

హెయిలీ సెలాసీ హయంలో ఉన్నత స్థాయి నాయకుడైన రెజాముచ్ ఇంటిపై సైనికులు దాడి చేసినపుడు, నేటి మధ్యాహ్నం పెద్దఎత్తున కాల్పులు వినిపించాయి. ఆయన సైనిక ప్రభుత్వానికి లొంగిపోవడానికి నిరాకరించాడు.

సైనిక దళాలు మాజీ నాయకునిఇంటిపై మరఫిరంగులతో కాల్పులు జరిపాయి.

నాన్ జర్నలిస్టులకు వేతన సంఘం

బిల్లు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు — నాన్-జర్నలిస్టులకు వేతన సంఘం నియమించే అధికారం కల్పించగల బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

బిల్లుపై చర్చకు కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి సమాధానమిస్తూ, మేనేజింగ్ అధికారులుగల ఉద్యోగులను కూడా ఈ బిల్లు పరిధిలోకి తేవాలన్న సూచనను త్రోసివుచ్చారు.

జర్నలిస్టుల సంస్థలకు వేతన సంఘంలో సభ్యత్వం కల్పించడంలో ప్రభుత్వం చట్ట ప్రకారం వ్యవహరించగలదని, ఎవరిపట్ల పక్షపాతంతో వ్యవహరించబోదని ఆయన హామీ ఇచ్చారు.

హిందుస్తాన్ టైమ్స్ సంపారదుని ఉదంతంతో ప్రభుత్వానికి ఎట్టి సంబంధం లేదని ఆయన చెప్పారు.

దేశంలో ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యానికి ముప్పు

ప్రజలకు శ్రీ బారువా హెచ్చరిక

బెంగుళూరు, డిసెంబరు 2— దేశంలో ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి ఏర్పడిన ముప్పుపట్ల అప్రమత్తంగా వుండాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్ బారువా నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడానికి ప్రయత్నిస్తున్న దేశీయ, విదేశీ శక్తులతో పోరాడవలసిందిగా ప్రజలను శ్రీ బారువా కోరారు.

శ్రీ మురార్జీ బెదరింపు

(1వ పేజీ తరువాయి)

కారణాలను ఆధారంగా తీసుకోవాలని కోరారు.

శ్రీ మధు దండావతే మాట్లాడుతూ, పరిపాలకులు అక్రమంగా వ్యవహరిస్తే స్వతంత్ర భారతంలో కూడా పార్లమెంటరీ పద్ధతులతోపాటు సత్యాగ్రహాన్ని కూడా అవలంబించవచ్చునని మహాత్మా గాంధీ సూచించినట్టు చెప్పారు.

తాము సత్యంకోసం పోరాడుతున్నామని ఆయన అన్నారు.

మైనారిటీవర్గంచేసే ఒత్తిడులకు తాము లొంగిపోమని ఉద్ఘాటించిన కాంగ్రెసు సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ, వారి వాదాన్ని వారికే చెప్పికొట్టగలమని, తాము మెజారిటీవర్గంచేసే ఒత్తిడులకు లొంగగలమని భావించరాదని శ్రీ మిశ్రా అన్నారు.

తాము కూడా ఓటర్లలో 50 శాతం మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని ఈ మాదిరిగా తమను అవమానించరాదని శ్రీ మిశ్రా ఉద్ఘాటించారు.

శ్రీ మధులిమాయే

మురార్జీ వాదనను శ్రీ మధులిమాయే సమర్థించుతూ, స్పీకర్ ఇచ్చిన రూలింగ్ సభలో ప్రస్తావనకు తెచ్చిన కొన్ని అంశాలను స్పృశించలేదని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. సి. సాఠే మాట్లాడుతూ, ప్రతిపక్షాల తరపున "మీరు (స్పీకర్) ఇచ్చిన రూలింగ్‌పై విమర్శలు చేసే వకాల్తా మురార్జీ పుచ్చుకొన్నారు' అని అన్నారు.

వాజ్‌పాయి

జనసంఘం సభ్యుడు శ్రీ వాజ్‌పాయి మాట్లాడుతూ తుల్ మోహన్‌రామ్ నడవడికపై చర్చించడానికి సి.పి.బి. విచారణ అవసరమని అన్నారు.

"సభలోని ఒక సభ్యుని నడవడికపై ప్రశ్న వచ్చినపుడు సభ చర్చించాలన్న సంప్రదాయం లేదా?" అని అయన కాంగ్రెసు సభ్యులను ప్రశ్నించారు.

ఈ తుంటరికోణంతో సంబంధంవున్న కొందరు మంత్రులు, సి.పి.బి. ఆధీనస్థానం కాపాడడానికి శ్రీ తుల్ మోహన్‌రాంను "బలిపశువు"గా చేస్తున్నారన్న తన అభిప్రాయాన్ని శ్రీ వాజ్‌పాయి పునరుద్ఘాటించారు.

మెజారిటి పక్షం బలం వుండగా యదార్థాన్ని ఓటింగ్‌లో నిర్ణయించరాదని ఆయన అన్నారు.

మురార్జీదేశాయ్ ప్రతిపక్ష నాయకుడుగా ప్రతిపక్షాల అభిప్రాయాలను తెలియజేశారని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

శ్రీ తుల్ మోహన్‌రాంనేగాక, లైసెన్సుల కుంభకోణంతో సంబంధంవున్న ఇంకా సభ్యులను కూడా తొలగించాలని శ్రీ త్యోర్మిర్యాలు బసు తమ తీర్మానంలో కోరారు.

సి. పి. బి. దర్యాప్తు ప్రాతిపదికగా లైసెన్సుల కుంభకోణం గురించి దర్యాప్తు చేయడానికి స్పీకర్ నాయకత్వాన పార్లమెంటరీ కమిటీ నెలకొల్పాలని కోరుతూ శ్రీ బసు ప్రవేశపెట్టిన మరొక తీర్మానం ఇప్పటికే స్పీకర్ వద్దవుంది.

లైసెన్సు కుంభకోణానికి సంబంధించి 13 తీర్మానాలను స్పీకర్ స్వీకరించినట్టు లోకసభ బులెటిన్‌లో తెలిపారు.

వాటిని ప్రవేశపెట్టిన వారందరూ సోషలిస్టు, జనసంఘం సంస్థా కాంగ్రెస్, మార్క్సిస్టు పార్టీ, వి. కె. డి, సి. పి. ఐ డి. ఎం. కె. లు ప్రతిపాదించాయి

స్మగ్లర్లపై రాష్ట్రపతి ఉత్తర్వు

తిరస్కరించాలని లోకసభలో అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబరు 3 — స్మగ్లర్లు కోర్టుకు వెళ్ళే హక్కును తొలగించే రాష్ట్రపతి ఉత్తర్వును తిరస్కరించాలని కోరుతున్న ప్రతిపక్ష తీర్మానం పిన్న లోకసభలో చర్చకు వచ్చింది.

జనసంఘ నాయకుడు శ్రీ ఎ.బి. వాజ్‌పాయి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, స్మగ్లర్ల ప్రాథమిక హక్కులను రద్దు చేయడానికి ప్రత్యేకాధికారాలను వినియోగించడం ద్వారా సాధారణ చట్టాలను ప్రభుత్వం హాస్యాస్పదంగా మార్చివేస్తున్నదని విమర్శించారు.

పాకిస్తాన్‌తో వాణిజ్య సంబంధాలుకూడా పునరుద్ధరణ జరిగిన ప్రస్తుత పరిణామాలలో, ఇంకా అత్యవసర పరిస్థితి కొనసాగుతుండడంలో న్యాయమేమిటి అని శ్రీ వాజ్‌పాయి ప్రశ్నించారు. అత్యవసర పరిస్థితిని మూడేళ్ళక్రితం ప్రకటించడానికి కారణమైన విదేశీ దురాక్రమణను, స్మగ్లింగుకు సంబంధం ఏమిటి అని కూడా అయన తన ప్రసంగంలో ప్రశ్నించారు.

ఇంజనీర్ల సంఘం అధ్యక్షుని హర్షం

హైదరాబాద్, డిసెంబరు 3 — డిప్లొమాతో పనిచేస్తున్న పదిహేనువుందు అసిస్టెంట్ ఇంజనీర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పి. డబ్ల్యు. డి శాఖలో ప్రమోట్ చేసినందుకు ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని అభినందించారు

ఈ చర్య డిప్లొమా ఇంజనీర్లకు జరిగిన అన్యాయాన్ని తొలగించిందని అయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ దూతలు ఇంఫాల్ పయనం

మణిపూర్‌లో రాజకీయ పరిస్థితి పరిశీలనకు

న్యూఢిల్లీ, డిసెంబరు 2—మణిపూర్‌లో రాజకీయ పరిస్థితి ప్రత్యక్షంగా చూసి మదింపు చేసేందుకు, కాంగ్రెసు అధిష్ఠానవర్గం కొరికమేరను ఇద్దరు పార్లమెంటు సభ్యులు రేపు ఇంఫాల్ వెళుతున్నారు. వీరు ప్రొఫెసర్ ఎన్. తాంబిసింగ్, బి కాండిసింగ్.

ప్రొఫెసర్ తాంబిసింగ్ యు.ఎన్ ఐ. విలేకరితో నేటి రాత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో తమ రాష్ట్ర పార్టీ తీసుకున్న నిర్ణయం సరైనదేనని చెప్పారు.

మంత్రివర్గంలో చేర్చుటనే కాంగ్రెసు సభ్యుల డిమాండు ముఖ్యమంత్రి సైకియా తిరస్కరించడం మిశ్రమ ప్రభుత్వాలు సూత్రాలకు విరుద్ధమని ఆయన అన్నారు.

కాంగ్రెసు నాయకత్వాన మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి రాష్ట్రపార్టీ ఆతురతలో వున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర లెజిస్లేచర్ పార్టీలో భేదాభిప్రాయాలు

ఇంఫాల్, డిసెంబరు 2—సైకియా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తూ పార్టీ నాయకుడు శ్రీ ఆర్. కె. దొరేంద్రసింగ్ నైకొన్న నిర్ణయం "దురదృష్ట కర్య" అని మణిపూర్ అసెంబ్లీలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ ఇబోకోంబిసింగ్ చీఫ్ విప్ శ్రీ కె. శ్యాం సింగ్ నేడు అభివర్ణించారు.

వారిద్దరూ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, కేంద్ర నాయకులు ఒకరు ఇంఫాల్ వచ్చి పరిస్థితిని పరిశీలించాలని కోరారు.

ఇలా వుండగా, శ్రీ దొరేంద్రసింగ్ కొతగా నెలకొల్పిన న్యూ డెమొక్రటిక్ పార్టీకి అసెంబ్లీలో మెజారిటీ వున్నదన్న దాన్ని ముఖ్యమంత్రి శ్రీ సైకియా ఖండించారు. గవర్నరుకు ఆయన లేఖ వ్రాస్తూ పి. డి. ఎఫ్ కు శాసనసభలోని 60 మంది లోను 33 మంది మద్దతు వున్నట్టుతెలిపారు.

గవర్నరు శ్రీ ఎల్. పి. సింగ్ ప్రస్తుతం ఆయా పార్టీలకు గల మద్దతును పరిశీలిస్తున్నారు.

దేశంలో 50 వేలమంది కార్యకర్తలకు శిక్షణ

హైదరాబాద్‌లో కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 3—ఫిబ్రవరి 15 నాటికి అఖిల భారత కాంగ్రెసు కమిటీ దేశవ్యాప్తంగా 50 వేల మంది కార్యకర్తలకు శిక్షణ ఇస్తుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె బారువా నేడిక్కడ చెప్పారు.

బెంగుళూరు నుంచి నేటి సాయంత్రం ఢిల్లీ వెడుతూ ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో శ్రీ బారువా పత్రికా విలేకరులతో ప్రసంగించారు.

పార్టీ నిబంధనల ప్రకారం మొదట శిక్షణ యివ్వవలసి వున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు. అంతేకాక, సంస్థను పైలన్యవంతం చేయడానికి ఇలాంటి శిక్షణ అవసరమని. కాంగ్రెసుకు జిల్లా కాంగ్రెసు కమిటీలే మూలస్తంభాలని. అందువల్ల జిల్లా, తాలూకా సంఘాలను పటిష్ఠం చేయడానికి ఇది అవసరమని ఆయన చెప్పారు.

జిల్లా స్థాయిలో జరిగే శిక్షణ శిబిరాలకు క్రియాశీలక సభ్యులు, స్థానిక శాసన సభ్యులు, తదితరులు హాజరవుతారని. రాష్ట్ర స్థాయిలో జరిపే శిక్షణ శిబిరాలకు అడ్‌హాక్ కార్యవర్గం సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, ఒక కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్‌లు హాజరవుతారని శ్రీ బారువా వివరించారు.

జిల్లా శిబిరాలకు హాజరవుతున్నందున రాష్ట్రస్థాయి శిబిరానికి లెజిస్లేటర్లను ఆహ్వానించవలసిన అవసరంలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా కాంగ్రెసు అధ్యక్షుడుచెప్పారు.

రాష్ట్ర స్థాయిలో నాగార్జునసాగర్ వద్ద జనవరి ఎడవ తేదీన జరిగే శిబిరానికి శ్రీ బారువా ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్రంలో వి. సి. సి. పనిచేస్తున్న తీరుపట్ల సంతృప్తి చెందారా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఒక అభిప్రాయం ఇప్పుడే చెప్పడం సాధ్యం కాదని, అయినా వి. సి సి. పని తీరుపై తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన చెప్పారు. మిగతా వర్గాల వారికి కూడా ప్రాతినిధ్యం వుండే విధంగా మంత్రివర్గ విస్తరణ జరగాలని కొరుతూ కూడా తమకు ఎలాంటి అభ్యర్థన అందలేదని కూడా ఆయన తెలియచేశారు.

విమానాశ్రయంలో కాంగ్రెసు అధ్యక్షునికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వి సి సి. అధ్యక్షులు శ్రీ వీరమోదని వెంకటనారాయణ, మంత్రులు శ్రీ జనారెడ్డి రాజారాం, పురుషోత్తమరెడ్డి, శ్రీమతి లక్ష్మీదేవి, వి వి సి కార్యదర్శి శ్రీ బోయి శేఖర్, గోవిందసింగ్, ధర్మారెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటనరసింహారావ్, ఖలీల్ బేగ్, కోన ప్రభాకరరావుతోసహా పెద్దసంఖ్యలో లెజిస్లేటర్లు స్వాగతం చెప్పారు.

ఖరీఫ్ సీజనులో 50 లక్షల టన్నుల బియ్యం సేకరణ

వ్యవసాయ ధరల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, డిసెంబరు 2— 1974-75 ఖరీఫ్ సీజనుకు 50 లక్షలటన్నుల బియ్యం, 15 లక్షల టన్నుల కాయధాన్యాలు సేకరించాలని వ్యవసాయ ఉత్పత్తుల ధరలసంఘం సిఫారసు చేసినట్టు వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేడు లోకసభలో వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు

లక్ష్యాన్ని ఏ మేరకు సాధించడం వీలవుతుందో ఇప్పుడే చెప్పడం సాధ్యం కాదని. అయితే, వీలయినంత ఎక్కువ స్థాయిలో ఖరీఫ్ ఆహార ధాన్యాల సేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అయన తెలియజేశారు.

ఇండియా అలీన విధానం

ఢిల్లీ పౌర సన్మాన సభలో చెక్ ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 3— శాంతియుత సహజీవన విధానాన్ని, అలీన విధానాన్ని అమలుపర్చడంలో ఇండియా అనుసరించిన వ్యూహాలను చెకోస్లొవాకియా ప్రధాని స్ట్రౌగల్ నేడు హర్షం ప్రకటించారు.

పౌర సన్మానసభలో మాట్లాడుతూ అలా అన్నారు.

దారిద్ర్యాత్మకమైన ఎర్రకోటవద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ, శాంతియుత సహజీవనం. అలీన విధానం స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభావంలో రూపొందినవని స్ట్రౌగల్ పేర్కొన్నారు.

"సోవియట్ యూనియన్ అలీన దేశాల మధ్య పొత్తు వుండాలని ఇండియా ఉద్ఘాటించడంవల్ల మాకు ఆనందంగా వుంది" అని చెక్ ప్రధాని అన్నారు.

ప్రపంచ శాంతిపాలనకు, అంతర్జాతీయ సంబంధాలన్నీ ప్రజాస్నేహపూరితంగా చేయడానికి, శాంతి పరిరక్షణ కృషికి చెకోస్లొవాకియా, ఇండియాలు పాటుపడగలవన్న విశ్వాసాన్ని అయన వ్యక్తం చేశారు.

కర్ణాటక ప్రభుత్వం అనాథ శిశువులను, పిల్లలను ఆదుకోనడానికి కొన్ని ప్రత్యేకమైన పథకాలను ప్రారంభించే విషయమై ఆలోచిస్తున్నట్టు [illegible]

"అసెంబ్లీలో మంత్రి ఇచ్చిన హామీ అమలుచేయలేదు"

విద్యుత్ కార్మిక సంఘం నాయకుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3— డిసెంబర్ 11 నుంచి నిరవధిక సమ్మెకు కృతనిశ్చయాన్ని వ్యక్తంచేస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శక్తిబోర్డు ఉద్యోగుల కార్యాచరణసంఘం కన్వీనర్ శ్రీ ఎ. వెంకటేశం, ఉద్యోగుల సమన్వయ అధ్యక్షుడు శ్రీ జి. ఈశ్వర్, బోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు లేదా కోర్కెలు ఎట్ల ప్రవర్తిస్తున్న వైఖరిని విమర్శించారు.

విన్ని ఇక్కడి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారు మార్చి 29 వ తేదీన అసెంబ్లీలో విద్యుత్శక్తిశాఖ మంత్రి శ్రీ జి. రాజారాం ఇచ్చిన హామీకి విరుద్ధంగా 6000 మంది ఎన్. ఎం. ఆర్. లను తొలగించాలని చైర్మన్ కోరుతున్నారని పేర్కొన్నారు.

చాలాకాలం పరిష్కారం కాకుండావున్న న్యాయమైన కోర్కెలకోసం రక్కువ వేతనాలు పొందుతున్న కార్మికులు సమ్మెబాటపట్టడం తగదు. బోర్డుకు ఏటా ఎనిమిది కోట్లు నష్టం వస్తున్నదని చైర్మన్ పేర్కొంటూ వస్తున్నారని వారు చెప్పారు. గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం వల్ల, పెద్ద పరిశ్రమలకు టారిఫ్ రేట్లు తగ్గించే తక్కువ ఫలితం విద్యుత్ సరఫరా చేయడంవల్ల బోర్డుకు నష్టం వస్తున్నదని వారు పేర్కొన్నారు.

ఆర్థికంగా లాభమా, నష్టమా అనే విచక్షణతో నిమిత్తం లేకుండా ప్రతి గ్రామాన్ని విద్యుద్దీకరించాలన్న ప్రభుత్వ విధానం ప్రాతిపదికగా బోర్డు వ్యవహరించవలసి రావడంచేత. ఈ పథకం కింద బోర్డుకు వాటిల్లే నష్టాలను ప్రభుత్వం సబ్సిడీలద్వారా పూరించాలని వారు పేర్కొన్నారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వంలో అవినీతి

అబ్దుల్లా ఆరోపణ

జమ్మూ, డిసెంబరు 3—జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం అవినీతిపరమైనదని, లంచగొండితనం అధికమైందని షేక్ అబ్దుల్లా దుయ్యబట్టారు.

అవినీతిని దుర్వినియోగం చేసి కోట్లాది రూపాయలు సంపాదించిన వారం దరు ప్రజలకు వివరాలు చెప్పవలసి వస్తుందని అన్నారు.

డెమొక్రాటిక్ నేషనలిస్టు పోరమ్ సదస్సును ప్రారంభిస్తూ అహారధాన్యాల విక్రయానికి ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే పద్ధతిని ఆయన విమర్శించారు.

అహారధాన్యాల సబ్సిడికి కోట్లకొలది రూపాయలు వ్యయంచేయడం అవమానకరమని. సబ్సిడీ ఆహారాన్ని తిన్నా కూడా రాష్ట్ర ప్రజలు ఎన్నటికి పైకి రాజాలరని అన్నారు.

న్యాయం సమానత్వం, నిష్పక్షపాత దృక్పథం ప్రాతిపదికలపై జమ్మూ-కాశ్మీర్‌ను నిర్మించడంలో తనకు చేయూతనివ్వవలసిందని షేక్ అబ్దుల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలో పొడవైన వరి విత్తనం

రాయపూర్, డిసెంబరు 3—ఇక్కడికు సమీపంలోని బరోండా గ్రామంలో ఒక పరిశోధనా కేంద్రం ప్రపంచంలోకెల్లా పొడవైన వరి విత్తనాన్ని రూపొందించింది.

ఈ విత్తనంపేరు బోక్రా-బోక్రి (భార్య భర్త) అని అర్థం. విత్తనం పొడవు 14.5 మిల్లిమీటర్లు. ఇంతకు పూర్వం దైనాలో రూపొందిన ఫాంగ్‌మింగ్ నాన్ రకం పొడవైనదిగా ఎరిగణించబడింది. దాని పొడవు 14.23 మిల్లిమీటర్లు.

పరిశోధనల నిమిత్తం ఈ కేంద్రంలో పండించుచున్న అనువేల రకాల వరి వంగడాలను పరిశోధన కేంద్రం సలహాదారు డాక్టర్ రియోహారియా విలేకరులకు చూపించారు.

త్వరలో కాకినాడలో ఈతకొలను నిర్మాణం

జిల్లా కలెక్టర్ ప్రకటన

కాకినాడ, డిసెంబరు 3—అక్షర వాతావరణ రూపాయల ఖర్చుతో త్వరలో కాకినాడలో స్విమ్మింగ్‌పూల్ (ఈతకొలను) నిర్మాణం జరుగుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. రంగనాథన్ మొన్న ఇక్కడ ప్రకటించారు. ఈ మొత్తంలో 25 వేలు విరాళంగా ఇవ్వడానికి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ అంగీకరించిందని ఆయన తెలిపారు

ఆంధ్రప్రదేశ్ ప్రథోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమాలను

రాజంపేటలో సన్నకారు రైతుల సహకార సంఘం

మినీసూపర్‌బజారుకు కూడా ఎం.ఎల్.ఎ. కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజంపేట, డిసెంబరు 3— కడప జిల్లా రాజంపేట సమితిలో "స్మాల్ ఫార్మర్స్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ" ఏర్పాటుకు శాసనసభ్యురాలు శ్రీమతి కె. ప్రభావతమ్మ పూనుకొని, వెయ్యిమందికి పైగా సభ్యులను చేర్చింది. వారిద్వారా రు. 16 వేలను షేరు ధనంగా వసూలుచేసి రిజిస్ట్రేషన్ కొరకు రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ రిజిస్ట్రారుకు పంపారు.

మినీ సూపర్‌బజారు

రాజంపేటలో కొత్తగా "మినీ సూపర్ బజార్"ను నెలకొల్పడానికి కూడా శ్రీమతి ప్రభావతమ్మ తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇటీవల పై విషయమై రాజంపేట పంచాయతీ సర్పంచ్ శ్రీ వి. ఆర్. సత్యనారాయణ ఆధ్వర్యాన జరిగిన సభలో పైకొల్పులు సుమారు రు. 15 వేలను వసూలు చేసి ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

మిగిలిన పైకొన్ని శ్రీమతి ప్రభావతమ్మ ఆధ్వర్యాన గ్రామీణ ప్రజలవద్ద వసూలుచేయడానికి నిశ్చయించారు.

సభ్యులుగా చేరగోరేవారు రు 5లను చెల్లించవలసివున్నది.

ఎరువుల పంపిణీ

రాజంపేట, డిసెంబర్ 3— రసాయనిక ఎరువుల పంపకం కొరకు ఏర్పడిన రాజంపేటతాలూకా కోదూరు (ఆర్.ఎస్.) బ్లాక్ స్థాయి ఎరువుల సంఘం సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. వి. కేశవరెడ్డి ఆధ్వర్యాన ఇటీవల సమావేశమై బ్లాక్‌కు కేటాయించిన 133 టన్నుల నత్రజని ఎరువులు. 72 టన్నుల మిశ్రమ ఎరువులను సెప్టెంబరు, అక్టోబరు నెలలలో నాటిన వరి పైరుకు ఎకరాకు ఎనిమిది కిలోల యూరియా చొప్పున పంచడానికి తీర్మానించారు.

జిల్లా కలెక్టరు అంచనా మేరకు మొత్తం సమితి ప్రాంతంలో 8 692 ఎకరాల భూమిలో వరిసాగు జరిగినది.

సమితి అభివృద్ధి అధికారి శ్రీ ఎస్ అసిమ్ సైదులు ఎరువుల పంపకంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. ఆయా ప్రాంతాలలోని రైతులకు సులభంగా ఎరువుల పంపిణీకి మూడు పంపిణీ కేంద్రాలను పుల్లంపేట చిట్వేలి, కోదూరులలో ఏర్పాటుచేశారు.

అయితే, వీరు ఇచ్చిన ఎరువులు చాల తక్కువని, ఎక్కువ ధరపెట్టి కొనడానికి బజారులో ఎరువులు దొరకడంలేదని. రైతులు నిరాశ నిస్పృహలతో తిరిగి పోతున్నారు.

విశాఖ జిల్లా బాలికల క్రీడోత్సవం

అనకాపల్లి, డిసెంబరు 3— సాయికగవరపాలెం హైస్కూల్‌లో విశాఖ జిల్లా ఉన్నత పాఠశాలల క్రీడా సంఘం ఆధ్వర్యాన బాలికల ఆటలను ఇటీవల మూడు రోజుల పాటు నిర్వహించారు. కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్ జగ్గిరెడ్డి పర్యవేక్షించారు.

క్రీడోత్సవాలలో 34 పాఠశాలల నుంచి 450 మంది బాలికలు పాల్గొన్నారు.

ముగింపు సభలో ఎం. ఎల్. సి శ్రీ పి. వి. తులసీరావు, శ్రీ కె. రామునాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి, క్రీడా సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. చిన్నపంతులు, జోనల్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ సత్యనారాయణ ప్రసంగించారు. బహుమతులను విజేతలకు శ్రీ కె. రామాంగస్వామి ప్రదానం చేశారు. డాక్టరు శ్రీ కె. కమలాదాయ్ వందన సమర్పణతో సభ ముగిసినది.

హుజూరునగరులో ఆంధ్ర బ్యాంకి శాఖకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, డిసెంబరు 3— నల్లగొండజిల్లా హుజూరునగరు పట్టణంలో ఆంధ్ర బ్యాంకి శాఖకు ఇటీవల అసిస్టెంటు జనరల్ మేనేజరు శ్రీ కె. జి. కె మూర్తి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. శేషగిరిరావు కూడా హాజరైయ్యారు.

తొలి రోజున సుమారు రెండు వందల మంది బ్యాంకికి తమ ఖాతాలను తెరిచారు. సుమారు ఎనిమిది లక్షల రూపాయలను డిపాజిట్లుగా జమచేశారు.

బ్యాంకి ఏజెంటు శ్రీ ప్రభాకరరావు తేనీటివిందు చేశారు.

రేపల్లెపద్ద నగరంలో వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు

జూనియర్ ఇంజనీర్ల హోదా

పెంపుదలకు విశాఖలో మంత్రులకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, డిసెంబరు 3— ఇటీవల విశాఖజిల్లా జూనియర్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు శ్రీ పిన్నింటి శ్రీధర్, కార్యదర్శి శ్రీ ఎం. వీరాచారి నాయకత్వాన జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్ల ప్రతినిధివర్గం ఇక్కడ ప్రభుత్వం సర్క్యూట్ హౌస్‌లో రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రి శ్రీ ఉదయరావు లక్ష్మణదాసు, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డిని కలుసుకొని మెమొరాండాన్ని అందజేస్తూ, పంచాయతీ రాష్ట్ర, హౌసింగ్‌బోర్డు, ప్రజారోగ్యశాఖలో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్లను కూడా ఇతర ప్రభుత్వశాఖలలో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్లమాదిరి సత్వరమే "గెజిటెడ్" చేయవలసిన విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుతం తాత్కాలిక జూనియర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న వారి సర్వీసులను క్రమబద్ధం చేసి డిక్లేరేషన్‌తో ఇటీవల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు దరఖాస్తు ఫారాలను పంపవలసినదిగా కోరుతూ 1973 జనవరి ఒకటవ తేదీ నాటికి రెండు సంవత్సరాలు తాత్కాలిక సర్వీస్ పున్నవారు మాత్రమే ఇంటర్వ్యూకి అర్హులని ఉదహరించారని. నాటికి తాత్కాలిక సర్వీస్ కల జూనియర్ ఇంజనీర్లు కొద్దిపు ది మాత్రమే వున్నారని, అందువలన అతేదీ నాటికి రెండు సంవత్సరాలు తాత్కాలిక సర్వీసు లేని జూనియర్ ఇంజనీర్లు కూడా సర్వీస్ కమిషన్‌కు అప్లికేషన్లు పంపారని, వారిని కూడా సర్వీసు కమిషన్‌వారు ఇంటర్వ్యూకి పిలిచేటట్లు చూడవలెనని కూడా ఆ మెమొరాండంలో ప్రతినిధివర్గం వారు మంత్రులను కోరారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డులో పని చేస్తున్న జూనియర్ ఇంజనీర్ల స్కేళ్ళు సాలుకి ఇతర ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న జూనియరు ఇంజనీర్ల స్కేళ్ళను కూడా పెంచవలెనని ఎల్లిక్ వర్క్సు శాఖలో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీర్లకు మాదిరి ఇతర ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న జూనియర్ ఇంజనీర్లకు కూడా సెలక్షన్ గ్రేడు సౌకర్యాలను కల్పించవలెనని వీరు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ప్రతినిధివర్గం వారు చెప్పిన విషయాలన్నింటినీ మంత్రులు ఇరువురు నాతో మాట్లాడి విన్నారు ఈ విషయాలను వచ్చే క్యాబినెట్ సబ్ కమిటీ మీటింగులో ఎరిగి లింపగలమని వారు హామీ ఇచ్చారు.

హిందీ సదస్సు

విశాఖపట్నం, డిసెంబరు 3— ఆంధ్ర విశ్వవిద్యాలయ హిందీ శాఖాధ్యక్షులు ఆచార్య జి. సుందరరెడ్డి దక్షిణ భారతీయ విశ్వవిద్యాలయాలలో హిందీ అధ్యయన, బోధన సమస్యల గురించి చర్చించే నిమిత్తం యు. జి. సి. వారి ఆర్థిక సహాయంతో 18, 19, 20 వ తేదీలలో ఇక్కడ సదస్సును ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రాంతాలలోని విశ్వవిద్యాలయాలలో హిందీ భాషాధ్యయన, బోధన విషయాల గురించి సమగ్రమైన పరిశీలన చేసి రాష్ట్ర భాష హిందీ పట్ల వివిధ ప్రాంతాల ప్రజలలో శ్రద్ధాసక్తులను పెంపొందించడానికి అవసరమైన పథకాలను రూపొందించి జాతీయ సమైక్యతను పెంపొందించేయడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యం అని ఆచార్య సుందరరెడ్డి తెలియచేశారు.

శిశుత్రయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి డిసెంబరు 3— ఇటీవల చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి తాలూకా పెద్దకనపర్తి లో 30 సంవత్సరాల యువతి ఒకేకాన్పులో ముగ్గురు ఆడపిల్లలను సుఖంగా ప్రసవించినది.

ఈమె శ్రీఅక్కంపల్లి సుబ్బరామయ్య భార్య శ్రీమతి సరోజమ్మ.

తల్లీ, బిడ్డలు ఆరోగ్యంగా వున్నారు.

పాల్వంచలో వెనుకబడిన తరగతుల బాలుర హాస్టల్

మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, డిసెంబరు 3— కొత్తగూడెం పంచాయతీ సమితిలోని పాల్వంచ వద్ద వెనుకబడిన తరగతుల బాలుర హాస్టలును రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఆ హాస్టల్‌లో 30 మంది బాలురు ఉన్నారు. పాల్వంచలో 100 మంది గిరిజన బాలుర హాస్టల్‌ను సక్రమంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి అభినందించారు. మిగిలిన వారు దానిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. దానికి సలహా సంమాన్ని నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.

వెనకటి నెలవులలో నిరక్షరాస్యులైన గ్రామస్థులను విద్యావంతులను చేయాలని హాస్టల్ బాలురను ఆయన కోరారు. 20 మంది కాలేజి బాలుర హాస్టల్‌ను మంత్రి అక్కడికక్కడే మంజూరుచేసి, తగిన భవనం చూడవలసిందని విద్యార్థులను కోరారు.

భూస్వాములకు హెచ్చరిక

పెద్ద భూస్వాములు అక్రమంగా ఆక్రమించుకొన్న ప్రభుత్వ భూములను, ఎంటలో సహా తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని కలెక్టర్ చెప్పినందుకు మంత్రి హర్షం వెలిబుచ్చారు.

తొలుత మంత్రి రామవరం బ్లాక్‌లోని షెడ్యూల్డు తరగతుల బాలికల హాస్టల్‌ను, కొత్తగూడెంలోని షెడ్యూలు తరగతుల బాలుర హాస్టల్‌ను సందర్శించారు.

శ్రీ భాట్టం కాంగ్రెసు కార్యకర్త అయినప్పటినుంచి చేస్తున్న సేవలను శాసన సభ్యుడు శ్రీ సిహెచ్. కాళయ్య ప్రశంసించారు. ఎది ఎకరాలకు పైన స్వంతభూమి కలిగినవారు, తాము ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను గౌరవప్రదంగా విడిచి పెట్టాలని, అపరంగా ప్రభుత్వ భూములను గిరిజనులకు కేటాయించడానికి అధికారులకు తోడ్పడాలని ఆయన కోరారు.

సమితి అధ్యక్షుడు శ్రీ జి. రంగారెడ్డి ప్రసంగిస్తూ, బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పెక్కుపథకాలను ప్రారంభించిందని అవి జయప్రదం అయ్యేటట్టు ప్రతి ఒక్కరూ చూడాలని కోరారు.

లక్ష్మీదేవి ఎల్లిలో భూమి లేనివారు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములకు, ఇళ్ళస్థలాలకు పట్టాలు యిస్తామని కలెక్టర్ శ్రీ వి. వి. ఆర్. కె. ప్రసాద్ హామీ యిచ్చారు. నెలకొనవర్యాయం వెనుకబడిన తరగతుల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలు చర్చించడానికి కలెక్టర్ అంగీకరించారు.

సభలో శ్రీయుతులు పామర్తి పిచ్చయ్య, వి. లక్ష్మీనారాయణ, జి. వీరభద్రం, వి. బాలయ్య ప్రసంగించారు.

ప్రస్తుత మైనింగ్ సంస్థను పాలిటెక్నిక్‌గా మార్చవలసిందని మంత్రికి శ్రీ ఎస్. వెంకటేశ్ విజ్ఞప్తి చేశారు.

మునేరు సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సు

ఖమ్మంనుంచి తిరుపతి వెళ్ళే మునేరు సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సును మంత్రి శ్రీ భాట్టం మొన్న ప్రారంభోత్సవంచేశారు. ఈ బస్సు కోదాడ, జగ్గయ్యపేట, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు మీదుగా తిరుపతి చేరుతుంది. ఖమ్మంలో ఉదయం 11-15 గంటలకు బయలుదేరుతుంది. తిరుపతికి 32.75 రూపాయలు చార్జీ వసూలు చేస్తారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ మొన్న హైదరాబాద్‌కు వెళ్ళే మరొక సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సుకు ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. టి. సి జిల్లా మేనేజర్ శ్రీ ఎం. వెంకటరామరెడ్డి ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

పిఠాపురం సొసైటీ

కొత్త పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, డిసెంబరు 3— ఇటీవల తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం అర్బాన్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి శ్రీ చెలికాని వెంకట భూసుర గంగాధరరామారావు అధ్యక్షులు, శ్రీ దామెర వెంకటసూర్యారావు ఉపాధ్యక్షులు, సర్వశ్రీ తోట జగన్నాథం, సింగుపల్లి నారాయణ, నప్పరపు పోలీసు, కొప్పన వెంకటబంధ్రమోహనరావు, గండేపల్లి సత్యనారాయణ, గూటాల సుబ్బారావు, కర్నీడివీర్రాజు కార్యనిర్వాహక సభ్యులుగా కొత్త పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

తాలూకా కోఆపరేటివ్ ఆఫీసరు శ్రీ వి. సూర్యప్రకాశరావు పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి.

ఆంధ్రబ్యాంకి సేవలు

కొవ్వూరులో చెయిర్మన్ వివరణ

కొవ్వూరు, డిసెంబరు 3— ఆంధ్ర బ్యాంకి చెయిర్మన్ శ్రీ కె. కె. నారాయణ ఇక్కడ ఆఫీసు భవనం మూర్తిడి సందర్భంగా ఇటీవలజరిగిన సభలో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల పెట్టుబడిలో నూటికి రు 25 వంతులు ఆంధ్రబ్యాంకి ఇచ్చి సహకరిస్తున్నదని. 124 కోట్ల డిపాజిట్లు కలిగి రాష్ట్రప్రజల బ్యాంకింగ్ అవసరాలను తీర్చడం చేసిన బ్యాంక్ జతో సమానంగా ఇది తీరుస్తున్నదని వివరించారు.

జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ అల్లూరి బాపిరాజు సభకు అధ్యక్షత వహించారు.

కొవ్వూరు ఏజంట్ శ్రీ ఎస్. వి. వి. ఎస్. మూర్తి స్వాగతం పలికారు. రిజినల్ మేనేజర్ శ్రీ ఆర్. సత్యనారాయణ, శ్రీ ఎం. అచ్యుతం, శ్రీ ఆర్. పార్థసారథి నారాయణ సభలో ఉపన్యసించారు.

పేరుకొనిపోతున్న చేనేతవస్త్రాల నిల్వలు

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 3— విజయవాడలోని ఆంధ్ర చేనేత కార్మికుల సహకార సంఘానికి ఋణాన్ని మంజూరు చేయడం ద్వారా జిల్లాలో చేనేత కార్మిక సహకార సంస్థలపద్ద, చేనేత వస్త్రాల ఉత్పత్తిదారుల వద్ద పేరుకొన్న రూపాయలను వైగా పేరుకొని పోయిన చేనేత వస్త్రాల నిల్వల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యుడు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు అయిన శ్రీ ఆర్. తిరుపతిరావు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

తూర్పు గోదావరిజిల్లాలో రెండున్నర లక్షల మంది చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని గెలుపొందగలరు.

సహాయమునకు 42 మొత్తంగల నమూనా

5	4	15	18
16	17	6	3
14	11	8	9
7	10	13	12

మొదటి బహుమతి : ఏడురోజుల కాశ్మీర్ ప్రయాణం. లేదా రు. 900 నగదు. 2 వ బహుమతి : ఒక టేపు రికార్డరు లేదా రు.500లు నగదు. 3వ బహుమతి:(800) టోయో జపాన్ మోడల్ 3 బ్యాండ్ అల్‌వర్లర్ ట్రాన్సిస్టర్‌ధర: రు.290/-లో ప్రతికుటుంబమునకు సగంధర. 4 వ బహుమతి : మా ఆఫీసుకుచేరిన మొదటి ఎంట్రీకి రు. 100/- నగదు ఇవ్వబడును.

ప్రమేయర్థ తీర్మానము ఖాయమైనది.

4 (నాలుగు) నుంచి 19 (పందొమ్మిది)వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 46 (నలభైఆరు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి ఖాళీ గడులను పూరించాలి. ఎంట్రీలకు సాదా కాగితం ఉపయోగించాలి. మీకు ఉపయోగపడే సూచనలు : ప్రతి గడిలోని అంకె కూడితే మీరు 46 మొత్తము పొందగలరు. అంకెలు తిరిగి ఏర్పాటు చేయడం ద్వారా అఫిషియల్ సౌభ్యాషన్ పొందగలరు. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజి. ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. పరిశీలనకొరకు ప్రతి ఎంట్రీకి 45 పైసల పోస్టల్ స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 23-12-74

KALTAX PHILIFS INDIA (AJ-46) P.O. Box No. 1023, Delhi-6.



AMI. ROHIT WARIAWALA 225, Khetwadi Main Road, Bombay-4 won Rs. 100,000

SUREKHA M. SARAF 163/64 Ravivar Peth 810, New Budhwar Peth POONA-2 won Rs. 18,000/-

AKSHAYA N. PARIKH E/16 Triveni 66, Walkeshwar Bombay won Rs. 10,000/-

INDRAVATI N. SHROFF Maragharwale, Raipur, Burhanpur, M. P. won Rs. 5000/-

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి గుజరాత్ సేవింగ్ సర్టిఫికెట్లతో లక్షల రూపాయలు సంపాదించు కొన్న అనేకమందిలో వీరు కొందరు.

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్

బహుమతులుగను, బోనస్సుగాను, రు. 12 లక్షలు ఇస్తున్నది.
మరి అప్పటికీ మీ డబ్బు మీకు తిరిగి వస్తుంది.

మా 16 వ వార్షికోత్సవ (గ్రూపులో మీ పేరు నమోదు చేసుకోండి. మీరు చెయ్యవలసిందంతా మొదటి నెల రు. 22—19 నెలలు ప్రతినెల రు. 19— మొదటి నెల 18—వందా+రు. 3—సభ్యత్వ రుసుము+1—సర్వీసింగ్ చార్జీలు) తరువాతి 19 నెలలు రు. 18—వందా మరి రు. 1—సర్వీస్ చార్జీలు) చెలించాలి. 21 వ నెల తరువాత మీరు ఏమీ చెల్లించ వలగ్యంలేదు. త్వరలోనే మీకు ఒక నెంబరున్న ప్యాసుబుక్కు అందుతుంది. ఆ నెంబరు స్కీముకాలం 75 నెలలమీదే.

బహ్మాండమైన బహుమతులను బోనస్సులను ఒకసారి చూడండి!

బహుమతులు: 75 నెలలు, ప్రతినెల 5 లక్షల బహుమతులు 1 వ బహుమతి రు 1,000— 4 బహుమతులు ఒక్కొక్కటి రు. 500— మొత్తం మీద నెలకు యిచ్చే బహుమతులు రు. 2,25,000—)

అదనపు బహుమతులు

(పథకం 5వనెల (1నుంచి 35 నెలలు) నెలకు 10 బహుమతులు : రెండు బహుమతులు ఒక్కొక్కటి రు. 5,000— రెండు బహుమతులు ఒక్కొక్కటిరు.3,500 రెండుబహుమతులు ఒక్కొక్కటి రు.2,500— రెండు బహుమతులు ఒక్కొక్కటి రు.700 రెండు బహుమతులు ఒక్కొక్కటి రు. 500/— మొత్తం రు. 1,95,200—)

ఇంకా ఎన్నో బహుమతులు

10 వ నెల ఒక స్పెషల్ ఎక్స్ట్రా బహుమతి రు. 1,00,000— 21, 65 డ్రాలలో ఒక ఎక్స్ట్రా బహుమతి ఒక్కొక్కటి రు. 50,000 * డ్రా నెంబర్లు 40, 50, 55 68, 75 లలో ఒక స్పెషల్ ఎక్స్ట్రా బహుమతి రొక్కం ఒక్కొక్కటి రు. 25 000 నెంబరు 3, 8, 17, 23, 31 డ్రాలలో ఒక ఎక్స్ట్రా బహుమతి ఒక్కొక్కటి రు. 18 000— మొత్తం బహుమతి రు. 4 33,000 —

ఉచిత కానుక

మీ చందా సర్వీస్ చార్జులతోసహా పూర్తిగా చెల్లించి, మీరు ఎప్పుడు బహుమతి గెలుచుకొన్నా మీరు అదా చేసుకొన్న డబ్బుకు 3 రెట్లు పొందండి.

మరి బోనసు బహుమతి

మొదటి 10 నెలలకు, తిరిగి 21 వ నెల నుంచి 30 వ నెల వరకు ప్రతి నెల 2000 బోనసు బహుమతులు ఒక్కొక్కటి రు. 10—రు. 4,00 000—

గెలవకపోయినా మీకు లాభమే

స్కీము ముగిసే లోపుగా మీ కేలాభము కలగని పక్షంలో కూడా మీకు మేము స్కీము చివర స్పెషల్ బోనసు క్రింద రు. 100— ఇస్తాం కనుక మీకు అప్పటికి లాభమే.

ఉచిత బహుమతులు కూడా

సభ్యులుగా చేరగానే ప్రతి ఒక్కరికి స్పెషల్ 40 సెంటు ప్లాస్టిక్ హాండ్ బ్యాగ్

స్పెషల్ ఆఫర్

మొత్తం సొమ్ము రు 398 అంతా ఒక్కసారి చెల్లిస్తే (అంటే రు. 360 + రు. 18 × 20 నెలలు అయిదా + రు. 3 పూర్తిగా చెల్లించబడిన సర్వీస్ చార్జీలు + రు. 3 సభ్యత్వ రుసుము) మీకు కలిగే లాభాలివి.

1. పెర్సనల్ పూర్తి చెల్లింపు బోనసు క్రింద రు. 30— దీనిని ముందే మినహాయించుకొని రు. 368— మాత్రమే చెల్లించవచ్చు.
2. మీకు అప్పటికీ అదనపు రు. 100 ల బోనసుకు అర్హత ఉంటుంది.
3. ప్రతినెల పడిపడిగా వాయిదాలు 20 నెలలపాటు చెల్లించే బాదరబందీ వుండదు.
4. ఎస్/సి రు 10— మాత్రమే చెలిస్తే సభ్యులందరికీ మీరు అదా చేసిన మొత్తాన్ని వాపసు ఇవ్వడానికి బ్యాంకు గ్యారంటీ ఏర్పాటు.

ఎలా పెట్టుబడి చెయ్యాలి?

ఇండియా అంతట వున్న మా ఏజంట్లి నెవరినైనా సంప్రదించండి. లేదా మనియార్డరు/బ్యాంకు డ్రాఫ్టు/పోస్టల్ ఆర్డరు/రొక్కం మా హెడ్ ఆఫీసు (481 కల్బాదేవి రోడ్డు బొంబాయి -400002)కు పంపండి. మీకు బ్యాంక్ అప్ బరోడా, ఇండియన్ బ్యాంకు, విజయా బ్యాంకులిమిటెడ్, ఒరిస్సా బ్యాంకు లిమిటెడ్‌లతో మెయిల్ ట్రాన్సఫర్ సౌకర్యాలున్నవి. పోటీలో చేరితేనైనా చెల్లించి మీ బొంబాయి మెయిన్ ఆఫీసుకు ట్రాన్సఫర్ చెయ్యమనండి. మీ పేరు, చిరునామా స్పష్టంగా వ్రాయడం మరువకండి.

బాధ్యత లేకుండా భాగ్యవంతులుకండి

ఈ కూపను కత్తరించి నేడే పంపండి

నేను మీకు రు. 368— పూర్తిగా చెల్లించబడిన సభ్యత్వ రుసుము/మీకు నేను మొదటినెల రు 22—చందా పంపుతున్నాను. ప్రతి నెల రు. 19— వంతున 19 నెలలు చెల్లిస్తాను.

AJ/V

పేరు.....

చిరునామా.....

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్
518 కల్బాదేవి, బొంబాయి 2, 1, 2, 3 అంతస్తులు

టెలిఫోన్: 310605—310533 ఉదయం 9—30 గంటలనుంచి రాత్రి 7—00 గం. ఆదివారాలు సెలవు.

నేడే మా 17వ బ్యాంకు డిపాజిట్ గ్రూపులో చేరండి మీకుచేరువలోని మా ఏజంట్లు, బ్రాంచి లేదా ఏజన్సీ ఆఫీసు కలుసుకోండి. ఉచిత సిలిండరు వ్రాయండి. అత్యధికమైన కమిషన్ పై ఏజంట్లు కావలెను.

వారిశ్రామిక రంగంలో ప్రమాణాల సంస్థ ప్రాధాన్యం

తిరుపతి సభలో ఇ.ఎస్.ఐ. డైరెక్టర్ వివరణ

తిరుపతి, డిసెంబరు 3— హైదరాబాద్‌లోని ఇండియన్ స్టాండర్డ్స్ డైరెక్టర్ శ్రీ ఎం. రఘుపతి గత నెల 27న ఇక్కడికి వచ్చారు.

సాయంత్రం ఎస్. వి. గవర్నమెంట్ పాలిటెక్నిక్ మీటింగ్ హాలులో జరిగిన స్థానిక పారిశ్రామికుల సమావేశంలో శ్రీ రఘుపతి మాట్లాడుతూ, పారిశ్రామికరంగంలోని ఉత్పత్తులకు ప్రమాణబద్ధంచేయవలసిన అవసరం గురించి వివరించారు.

దేశ పారిశ్రామిక రంగంలో ఐ. ఎస్. ఐ మార్కు లైసెన్సులు తీసుకున్నవారు 2500 మంది అని, తమ రాష్ట్రంలో ఐ ఎస్. ఐ. లైసెన్సులు తీసుకున్నవారి సంఖ్య 80 మంది అని ఆయన పేర్కొన్నారు.

ఐ ఎస్ ఐ. సంస్థ లక్ష్యాలు, ఆశయాల గురించి శ్రీ రఘుపతి ప్రస్తావించారు.

సమావేశానికి ఎలమంచిలి స్థానిక పారిశ్రామికులు హాజరైనారు. చిత్తూరులోని పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టరు వందన సమర్పణ చేశారు.

ఇండియన్ స్టాండర్డ్స్ సంస్థ డైరెక్టర్ శ్రీ రఘుపతి మళ్ళానూ తిరుపతి రేణిగుంట బెల్ట్ ప్రాంతంలోని వివిధ పరిశ్రమలలో సహా ఇక్కడి అసిస్టెడ్ ప్రైవేట్ ఎస్టేట్‌లోని పరిశ్రమలను సందర్శించి, అయా పరిశ్రమలలోపలుతమ పరిశ్రమల ఉత్పత్తులను ప్రమాణబద్ధంచేయడంలో ఎదుర్కొంటున్న కష్టనష్టాలు, సమస్యలను గురించి తెలిసికున్నారు.

హార్లీ హార్స్ అధిష్ఠాన సంఘం

రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లాలోని "హార్లీహార్స్" అధిష్ఠాన సంఘాన్ని తిరిగి పునర్నిర్మించింది.

చిత్తూరు కలెక్టర్ శ్రీ ఎం. ఎస్. రాజాచారి (ప్రస్తుతం జిల్లా సామాజికాభివృద్ధి అధికారి) శ్రీ ఎం. చంద్రశేఖర్ (సభ్యత్వ కార్యదర్శి), కమిటీలోని ఇతర సభ్యులు సర్వశ్రీ పి. నరసింహారెడ్డి, టి. వాల కృష్ణయ్య, ఆర్. నరసింహారెడ్డి, ఎన్. జనార్దనరెడ్డి, (పం పి లు), శ్రీమతి టి ఎస్. అనసూయమ్మ, సి. దాస్, విజయభాస్కుణి, మొఘల్ సైపుల్లా బేగ్, ఎ నరసింగరావు (శాసన సభ్యులు), పి. రాజగోపాల్ నాయుడు (ఎం.ఎల్.సి.), వి రామస్వామి రెడ్డి (జిల్లా పరిషత్ చైర్మన్) ఎస్.పి. చెంగల్వరాయనాయుడు (మాజీ ఎం.పి.) ఎస్ వరదాచారి (జన్నలిస్టు, వి నాగిరెడ్డి (సినీ పారిశ్రామికుడు) కేంద్రమంత్రులు, పారిశ్రామిక యాజమాన్యాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, వైద్య ఆరోగ్య సహకారి, అటవీ, దూరిజం శాఖల అధికారులు మూడేళ్ళపాటు అధికారంలో వుంటారు. హార్స్ హార్స్‌ను ఒక టూరిస్టు కేంద్రంగాను, దీనిని పిక్నిక్ స్పాట్‌గా అభివృద్ధిచేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు చేస్తారు.

ఏలూరు అయస్కర్మాగారం

పిఠాపురం, డిసెంబరు 3— స్థానిక అయస్కర్మాగారపు వైస్ ఛైర్మన్ ఇటీవల తాడేపల్లి రామారావు అధ్యక్షతన సమావేశమై "గోదావరి ఎక్స్‌ప్రెస్"ను పిఠాపురంలో హాల్ట్ కలిపివేయడంవల్ల విచారాన్ని వ్యక్తం చేసారు. తాలూకాలో 32 గ్రామాల ప్రజలకు "గోదావరి ఎక్స్‌ప్రెస్" రైలులో ప్రయాణంచేసే సౌకర్యం రద్దుచేయడం వల్లను రైల్వే అధికారుల వర్తనను నిరసిస్తూ తీర్మానించారు.

"గోదావరి ఎక్స్‌ప్రెస్"ను ఇక్కడ జాబ్ట్ ఇవ్వవలసిన రైల్వే అధికారులను విజ్ఞప్తి చేస్తూకూడా వీరు తీర్మానించారు.

పిఠాపురం మ్యునిసిపల్ కౌన్

సోషలిస్టు ఫోరం సభ్యులకు పదవులు

కాంగ్రెసు అధ్యక్షునిపై ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3— కాంగ్రెసు పార్టీ పదవులలో కొద్దిగా విరామకాల విషయంలోను, ఇతరత్రా కాంగ్రెసు సంస్థ కార్యకలాపాల నిర్వహణ బాధ్యతల పంపిణీలోను లోగడ రద్దులయిన సోషలిస్టుఫోరం సభ్యుల పట్ల అనుచితరీతిలో పక్షపాతదృష్టి వ్యక్తమవుతున్నదనే విమర్శను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బరువాను సన్నిహితంగా వుంచే వర్గాలు మొన్న ఖండించాయి.

కాంగ్రెసు అధ్యక్ష పదవిని శ్రీ బరువా స్వీకరించినప్పటినుంచి ప్రత్యేక బాధ్యతలను తమ భుజస్కంధాలపై వుంచుకొని, సమర్థవంతంగా నిర్వహించేవారి సహాయంతో పార్టీని పటిష్ఠంచేయడానికి కృషి చేస్తున్నారని ఆ వర్గాలవారు అన్నారు.

కమ్యూనిస్టు పార్టీనుంచి కాంగ్రెసుకు వచ్చినవారినే నరోరా శిబిరానికి ఆహ్వానించి దారినే విమర్శను కూడా ఖండించారు.

శ్రీ సత్‌పాల్ కపూర్, శ్రీ ఆర్. కె. సిన్హా, శ్రీ డి.పి. సింగ్ వంటివారిని ఆహ్వానించడానికి కారణం, వారికి కొన్ని రాష్ట్రాలలో శిక్షణ శిబిరాల నిర్వహణ బాధ్యతను అప్పగించడమేనని తెలిపారు.

నెహ్రూ పోరంకు చెందిన శ్రీ సంత్ లక్ష్మీసింగ్‌ను కూడా ఆహ్వానించినట్టు తెలిపారు.

సోషలిస్టు పోరంకు వ్యతిరేకులయిన శ్రీ శంకర్ దయాళ్‌సింగ్, శ్రీ హరికిషోర్ సింగ్‌లను కూడా ఆహ్వానించామని, శంకర్ దయాళ్‌సింగ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో శిబిరం నిర్వహణను అప్పగించారని అన్నారు.

శ్రీ ఆర్. కె. మిశ్రా (ఎం.పి.) కాంగ్రెస్ అధ్యక్షునికి ప్రత్యేక సహాయకులుగా వుంటున్నారని, ఆయనకు పార్టీలో ఎట్టి పదవి లేదని కూడా వివరించారు.

గుజరాత్ పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షులు సీనియర్ పార్టీ నాయకులను చిన్నచూపు చూశారనే ఆరోపణను కూడా ఖండించారు. యువకులను ప్రోత్సహించడమే కాంగ్రెసు అధ్యక్షుని ఆశయమని వివరించారు.

సైకిల్ కంపెనీ డైరెక్టర్ల అదృశ్యం

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3— హెరక్ సైకిల్ కంపెనీ డైరెక్టర్లు ముగ్గురు కనిపించడంలేదని. న్యూఢిల్లీలోని కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు నుంచి ఆ కంపెనీ పని చేయడంలేదని కంపెనీ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దేవవ్రత దాసువా నిన్న రాజ్యసభలో తెలియచేశారు.

ఆ ముగ్గురు డైరెక్టర్లు ఎక్కడవున్నది తెలియకుండలేదు. వారిని కనుగొనడానికి కృషి జరుగుతున్నదని ఆయన చెప్పారు. ఈ విషయంలో పోలీసు సహాయాన్ని కోరడం జరిగింది.

ఆ డైరెక్టర్ల పేర్లు: శ్రీ సురేంద్ర కుమార్ మహేశ్వరి, శ్రీ పి. సి. కె. జైన్, శ్రీ వి. కె. జైన్.

1964 నుంచి ఆ కంపెనీ స్థితిగతులు బాగాలేవని మంత్రి పేర్కొన్నారు. ఆ కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయవలసిందని ప్రభుత్వం సి.బి.ఐ.ను ఆదేశించింది. సి. బి. ఐ. దర్యాప్తు జరిపి, డైరెక్టర్లను ప్రాసిక్యూట్ చేసింది.

చట్టానికి లోబడి ఆ కంపెనీపై తైకొనవలసిన అన్ని చర్యలను కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తైకొంటున్నదని మంత్రి తెలియచేశారు.

ఆ కంపెనీకి సంబంధించిన అకౌంటు పుస్తకాలు ఎక్కడ వున్నాయన్న విషయం డిపార్టుమెంటుకు తెలియదని ఆయన చెప్పారు.

తన కుమారుని అరెస్టుపట్ల శ్రీబిజూపట్నాయక్ దిగ్భ్రాంతి

భువనేశ్వర్, డిసెంబర్ 3 — తన కుమారుడు శ్రీప్రేమ్‌ప్రకాష్ పట్నాయక్‌ను ఢిల్లీలో ఎత్తైజు చట్టంకింద గత శుక్రవారంనాడు అరెస్టు చేయడంపట్ల భారతీయ లోక్‌దళ్ ఉపాధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ మొన్న ఆశ్చర్యం ప్రకటించారు.

ఎత్తైజు శాఖ అధికారులు గత శుక్రవారంనాడు ఢిల్లీలో శ్రీ ప్రేమ్‌ప్రకాష్ నివాసగృహంపై దాడిచేసి, ఆక్రమంగా ఏడేళ్ల పారాసీసాలు కలిగిఉన్నాడన్న ఆరోపణపై అరెస్టుచేశారు.

గుజరాత్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షపదవి సమస్య

కేంద్రంలో శ్రీ ఓజా చర్చలు

అహమ్మదాబాద్, డిసెంబరు 3— ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షపదవి విషయంలో వివాదం రావడంలో మాజీ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర ఓజా మొన్న ఉదయం విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

కచ్ జిల్లాలో వర్షాభావానికి గురైన ప్రాంతాలలో పర్యటిస్తున్న శ్రీ ఓజా పార్టీ అధిష్ఠాన వర్గంనుంచి అత్యవసర సందేశం అందగానే భుజ్‌నుంచి నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. వెంటనే ఢిల్లీ బయలుదేరి వెళ్ళినట్టు పార్టీ వర్గాలు తెలియజేశాయి.

పార్టీ కార్యదర్శిని కుమారి సుకుమ్ చౌధురీ "డిక్టేటర్"గా వ్యవహరిస్తున్నారని దాదాపు అన్ని వర్గాలనుంచి ఫిర్యాదులు వచ్చినందున అడ్‌హాక్ కమిటీ అధ్యక్ష పదవి శ్రీ ఓజాకు అప్పగించే విషయం పరిశీలించదచ్చునని ఆ వర్గాలు తెలియజేశాయి.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా ఇటీవల ఈ రాష్ట్రం సందర్శించినప్పుడు, వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షం సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొనడానికి ప్రస్తుత పార్టీ వ్యవస్థలో మార్పు చేయాలని పార్టీ నాయకులు కోరారు.

శ్రీ సీతారాం కేసరి రాజీనామా ప్రతిపాదన

కాంగ్రెసు అధ్యక్షుడు ఇంకా పరిశీలన జరపలేదట

న్యూఢిల్లీ, డిసెంబరు 3 —తాను రాజీనామా చేయగలమన్న బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి ప్రతిపాదనను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బరువా ఇంకా పరిశీలించలేదు.

డిసెంబరు నాలుగవ తేదీన ప్రారంభమయ్యే బీహార్ శాసనసభ సమావేశం ముగిసిన అనంతరమే ప్రభుత్వంలో కాని, పార్టీలో కాని ఏవైనా తీవ్రమైన మార్పులుచేయడం జరుగుతుందని కాంగ్రెసు అధ్యక్షునికి సన్నిహితులైనవారు చెప్పారు.

శ్రీ కేసరి రాజీనామాకు సంసిద్ధత తెలపడానికి కారణాలు ఏమిటో వెల్లడికాలేదు. అయితే శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని ప్రతిఘటించేందుకు ప్రభుత్వంలో తీవ్రమైన మార్పులను అధిష్ఠానవర్గం చేయనందుకు అసంతృప్తిగా రాజీనామా చేయాలని సంకల్పించారనడం అబద్ధం కాబోదు. పాలనా వ్యవస్థలో మార్పులు చేసినంత మాత్రాన ప్రయోజనం వుండదని శ్రీ కేసరి అభిప్రాయపడుతున్నారట.

కాని శ్రీ కేసరి రాజీనామావల్ల కొత్త సమస్య ఉత్పన్నమవుతుంది. కనుక, ఆయనను కొంత కాలం వేచి వుండవలసిందిగా అధిష్ఠానవర్గం కోరింది.

చలిగాడ్పుకు అయిదుగురి మృతి

నవాడా, డిసెంబరు 3 — నవాడాలో చలిగాడ్పుల వల్ల ముగ్గురు పిల్లలతో సహా అయిదుగురు చనిపోయినట్టు మొన్న ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆరోపణలులేని రైల్వే ఉద్యోగుల పునరుద్ధరణ

ప్రభుత్వవైఖరిపై లోకసభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 3— రైల్వేసమ్మె కారణంగా విచారణ జరపవలసిన కేసులు ఏమీ లేని ఉద్యోగులను తిరిగి సర్వీసులోకి తీసుకోనందువల్ల నేడు లోకసభలో రైల్వే శాఖ స్టేట్‌మంత్రి మహ్మద్ షఫీఖురేషీని కాంగ్రెసు సభ్యులే దుయ్యబట్టారు.

ఈ సమస్యపై అరగంటకుపైగా కాంగ్రెసు పార్టీ, ప్రతిపక్ష సభ్యులు ఆయనను చీకాకు పర్చారు.

వ్యక్తిగత కారణంవల్ల కొందరు ఉద్యోగులను తిరిగి చేర్చుకోలేదని కాంగ్రెసు సభ్యులు ఆరోపించారు.

అలాంటి కేసు లేమైనా వుంటే దర్యాప్తు జరిపించగలనని మంత్రి హామీ ఇచ్చినా సభ్యులు తృప్తిపడలేకపోయారు.

హింసాత్మక చర్యలలో పాల్గొనట్లు ఆరోపణలుగల ఉద్యోగులు ఎంతమంది వున్నారని సభ్యులు పదే పదే ప్రశ్నించారు.

634 మందిపై విద్రోహ చర్యలకు, హింసాయుత కృత్యాలకు పాల్పడినట్లు 41 మందిపై విధేయులైన ఉద్యోగులకు అపకారం కల్గించేదార్న ఆరోపణలు కలవని ఖురేషీ ప్రకటించారు.

మొత్తం 8300 మందిపై ప్రాసిక్యూషన్ ఆరోపణలు కలవని, 3350 మందిపైన కేసులను ఉపసంహరించినట్టు, సాధ్యమైతే పరిశీలన అనంతరం మరికొంత మందిపై కేసులను ఉపసంహరింపగలమని ఆయన తెలియజేశారు.

హైకోర్టులు తీర్పులు ఇచ్చినా కొందరు ఉద్యోగులను రైల్వే శాఖ తిరిగి సర్వీసులోకి తీసుకోనందులేదన్న ఆరోపణను ఖురేషీ ఖండించారు.

శ్రీ సి. జగన్నాథరావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, డిసెంబర్ 3— ప్రస్తుత సంవత్సరంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పట్నాయక్ పథకం కింద హామీ ఇచ్చిన నిధులను వెంటనే విడుదల చేయవలసిన అవసరాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించేందుకు తెలంగాణా ప్లానింగ్, డెవలప్‌మెంటు కమిటీ చైర్మన్ శ్రీ సి. జగన్నాథరావు నిన్న సాయంత్రం ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 5

విజయవాడ

ఉ॥ 6-05 భక్తిరంజని. 7-15 సంస్కృత పఠనము. 7-30 భక్తిపిల్మ్ సంగీతం. 7-45 సంగీత శకలం. 8-20 కంఠంపాటి ఏడుకొండలు: నాదస్వరం. మ॥ 12-05 లక్ష్మీశంకర్, కర్మబాధేవి. 12-40 కార్మికుల కార్యక్రమం. 1-20 చిత్రతరంగిణి. 1-30 గ్రామలక్ష్మి. 2-10 కంఠపాటి ఏడుకొండలు: నాదస్వరం. సా॥ 5-30 హైదరాబాద్ వలె. 6-30 జానపద గేయాలు. 7-15 ఎ టపీమలు. 7-45 యువవాణి. 8-15 ఉభయకుశలోపరి. 9-15 ఆంగ్ల ప్రసంగం. 9-30 అఖిల భారత జానపద, ప్రాంతీయ సంగీతంగోష్ఠి ప్రాంత సంగీతం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-30 లలిత సంగీతం. 7-45 కర్ణాటక సంగీతం. 8-20 విజయవాడవలె. మ॥ 12-05 కర్ణాటక సంగీతం. 12-20 హిందీ వాతము. 12-40 కార్మికుల కార్యక్రమం. 1-10 చిత్రసీమ. 1-30 గ్రామలక్ష్మి. సా॥ 5-30 కర్ణాటక సంగీతం. 6-10 పద్మవ్యూహం బుర్రకథ. 6-55 మాటామంచి. 7-15 ఇల్లూ-వాకిలి 7-45 నేటి పరిస్థితిలో శ్రీ అరవిందుల దర్శనం (గోష్ఠి) 8-00 పట్టాన ప్రగతి-సూర్యశక్తి: ప్రసంగం డా॥ ఎన్. బాలకృష్ణ. 8-15 లలితసంగీతం: వి. సరళ. 8-30 చెళుకులు. 8-35అధిక జనాభా లాభమా-నష్టమా: చర్చ. 8-04 జానపద గేయాలు వరంగల్ జిల్లా గేయాలు.

హైదరాబాదు—బి

ఉ॥ 7-05 లలిత సంగీతం. 9-00 పి. ఎస్. రామలింగం: సితార్. 2-30 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలకు. 2-50 సుగం సంగీతం. సా॥ 5-30 కర్ణాటక సంగీతం. 9-00 పి.ఎస్. రామలింగం, వేణువు. 9-30 9-30 నైరంగ్.

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 సంగీతామృతం. ఎం. బాలముర కృష్ణ. 7-4 చిత్రగానం. 8-00 ఎ పి కోటేశ్వర టి రేవుపుడు: వయోలిన్ సుబ్రహ్మణ్యం కృష్ణన్: మృదంగం. మ॥ 12-02 రాధామనోహరి: వయోలిన్ 12-50 పెరిశ్రీ. 1-00 చిత్రగానం. 1-30 పద్మరాజశేఖర్: వీణ. 2-30 జి. కె. రాజేశ్వరి. 3-00 వయోలిన్ సా॥ 5-10 శీర్కాళి ఎ. అర్. సుబ్రహ్మణ్యం. 8-00పద్మరాజశేఖర్. వీణ. 8-30 కెయిది మ: 8-45 సంస్కృత కార్యక్రమం. 10-30 చిత్రగానం.

మద్రాసు—బి

ఉ॥ 7-45 సెమూర్ ఎస్ పి. కృష్ణన్. కె మహితీవేగ. 1-30 మహిళా మండలి వారి కార్యక్రమం. 8-05 ఇళయరాజా. 8-25 అంజలి.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-1
Editor
Narla Venkateswara Rao

రూబుల్‌తో రూపాయి మారకం విలువ తగ్గుదల

మాస్కో, డిసెంబర్ 3 — సోవియెట్ రూబుల్‌తో ఇండియా రూపాయి మారకం విలువ పౌండ్ స్టెర్లింగ్‌తోపాటు మరింత పడిపోయింది.

రష్యా స్టేట్‌బ్యాంకు విడుదలచేసిన డిసెంబర్ రేట్ల ప్రకారం వంద రూపాయలు 9.27 రూబుళ్ళకు సమానం. గత నెల ఈ రేటు 9.44 రూబుళ్ళు వుంది.

అలాగే డిసెంబరులో పౌండ్‌స్టెర్లింగ్ విలువ 1.72 నుంచి 1.66 రూబుళ్ళకు పడిపోయింది. నవంబరులో వంద డాలర్లకు 75.50 రూబుళ్ళు సమానం కాగా డిసెంబరులో 74.50 కి తగ్గింది.

ఈ ఏడాది మార్చినుంచి రూపాయిని, పౌండ్‌తోబాటు "ఫ్లోటింగ్ కరెన్సీగా" పరిగణిస్తున్నారు. అంటే పౌండ్ విలువ ఏ విధంగా మారితే రూపాయి విలువ కూడా అదేవిధంగా మారుతున్నట్టు పరిగణిస్తున్నారు.

ప్రపంచ ద్రవ్య మార్కెట్‌లో ఇండియా రిజర్వ్ బ్యాంకు ఇస్తున్న కొటేషన్ల ప్రాతిపదికపై ఈ పరిగణన జరిగింది.

ఇంటర్ యూనివర్శిటీ టెన్నిస్ రివర్స్ సింగిల్స్

బెంగుళూరుపై ఆంధ్ర విజయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, డిసెంబర్ 3—ఇక్కడ జరుగుతున్న ఇంటర్ యూనివర్శిటీ టెన్నిస్ పోటీలలో ఆంధ్ర యూనివర్శిటీజట్ల రివర్స్ సింగిల్స్‌లో బెంగుళూరు జట్టుపై విజయం సాధించింది.

అయితే బెంగుళూరు జట్టుపై సింగిల్స్, డబుల్స్‌లో ఓడిపోయింది.

పోటీలు ప్రారంభమై నేటికి రెండవ రోజు.

కుమారి రామలక్ష్మి (ఆంధ్ర) కుమారి జ్యోతిరమణ (బెంగుళూరు)ను 6-4, 6-4 స్కోరుతో ఓడించింది.

మొదట సింగిల్స్‌లో కుమారి శోభా నాయర్ (ఆంధ్ర) బెంగుళూరుకు చెందిన కుమారి మేరీ జయపై 6-4 6-2 ఓడిపోయారు.

మరొక మ్యాచ్‌లో ఢిల్లీజట్టు రెండవ సింగిల్స్, డబుల్స్‌లలో కేరళ జట్టును ఓడించింది.

మొదటి రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌ల కేరళ యూనివర్శిటీకి చెందిన మిస్ భద్ర ఎణిక్కరీ, ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన మిస్ మోహిని కపూర్ పై 7-5, 6-3 స్కోరుతో విజయం సాధించారు.

సంగ్రహ వార్తలు

ఉథాంట్‌కు వాల్డిమ్ శ్రద్ధాంజలి

న్యూయార్క్, డిసెంబర్ 3— ఐక్యరాజ్యసమితి మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, కడచిన సోమవారంనాడు మరణించిన ఉథాంట్‌కు సమితి సర్వసభ్య సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది. సంతాపతంగా పున్న ప్రపంచంలో వ్యక్త విలువల కోసం కృషిచేసిన మహనీయుడని ఉథాంట్‌కు సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డిమ్ శ్రద్ధాంజలి ఘటించారు.

ఐ. ఎం. ఎఫ్. మాజీ అధిపతి సూచన

జెనీవా, డిసెంబర్ 3— పెట్రోలు ఉత్పత్తి దేశాలు, పెట్రోలు దిగుమతి దేశాలకు ఇచ్చేబుణాలను పరిష్కరించాలి. పెరిగిన పెట్రోలియం ధరలను అవి తట్టుకునట్టు చేయాలనీ, అంతర్జాతీయ ద్రవ్య సంస్థ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. విపెర్రిపాల్ షిబెట్టర్ సూచించారు.

సెక్యులర్ పాలస్తీనా

బెల్‌గ్రేడ్, డిసెంబరు 3 — సమానత్వం, న్యాయం ప్రాతిపదికగా ముస్లింలకు, క్రిస్టియన్‌లకు, జ్యూయిష్‌లకు కలిసి సెక్యులర్ — అరబ్—జ్యూయిష్ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని పాలస్తీనా నాయకుడు అరాఫత్ యుగోస్లావియా ప్రధాని తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితిలో భూటాన్ ప్రతినిధి

న్యూయార్క్, డిసెంబర్ 3—ఐక్యరాజ్యసమితిలో భూటాన్‌కు కొత్త శాశ్వత ప్రతినిధిగా దాగో షేరింగ్ నిన్న తన నియామక పత్రాలను సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డిమ్‌కు సమర్పించారు.

ఇండో-పాక్ ఒప్పందం

కరాచీ, డిసెంబర్ 3—ఇండియా-పాకిస్తాన్ మధ్య వాణిజ్యం పునరుద్ధరణకు రేపే లో జరిగిన ఒప్పందం రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాల పునరుద్ధరణ కృషిలో ఒక మెట్టువంటిదని పాకిస్తాన్ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ అహమ్మద్ నాయక్ పేర్కొన్నారు.

పోలీసు లాఠీచార్జివల్ల గాయపడినవారిలో ఒక విద్యార్థి మృతి

గోండాలో

గోండా, డిసెంబరు 3— గృహనిర్మాణాలకు తలపడ్డారని చెప్పి సమూహంపై మొన్న పోలీసులు లాఠీచార్జి చేసిన ఫలితంగా గాయపడిన ఆరుగురు విద్యార్థులలో ఒకరు నిన్న ఉదయం ఇక్కడి జిల్లా ఆస్పత్రిలో చనిపోయినట్టు హైదరాబాద్ డివిజన్ కమిషనర్ శ్రీ జి. పి. మిట్టల్ మొన్న తెలియజేశారు.

గాయపడిన వారిలో మరొకరి పరిస్థితి ప్రమాదకరంగావుందని తెలుస్తున్నది. మిగిలిన నలుగురు కోలుకుంటున్నారు.

మరి ఎనిమిదిమంది విద్యార్థులు మాజీ తాలూక్దార్, అతని కుమారుడు జరిపిన కాల్పులలో గాయపడ్డారు.

వివాదంలోపున్న కథాంశం అటవీభూములలో మాజీ తాలూక్దార్ భవనం నిర్మించడంగా ఈ వివాదం బయలుదేరింది. ఆ ఆస్తిని, తతనిపడ్డపున్న ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్టు శ్రీ మిట్టల్ తెలియజేశారు.

రెండు ట్రక్కులు ఢీకొని నలుగురు స్త్రీల మృతి

బరోడా సమీపంలో

బరోడా, డిసెంబర్ 3— జిల్లాకేంద్రమైన సుమారు 10 కిలోమీటర్ల దూరంలో గుజరాత్ రాష్ట్ర ఎదుపుల ఫ్యాక్టరీ సమీపంలో ఎనిమిదవ జాతీయ రహదారిపై మొన్న రెండు ట్రక్కులు ఢీకొనడంవల్ల నలుగురు స్త్రీలు అక్కడికక్కడే మరణించారు. మరి నలుగురు పిల్లలు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రిలో చేర్చారు.

చనిపోయిన స్త్రీలు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. వారు పిల్లలతో బరోడానుంచి ట్రక్కులో పసాడేనా విక్రయానికి ఎదురుగా వస్తున్న మరొక ట్రక్కు ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది.

కృష్ణ సమర్పించు
శ్రీ విజయ కృష్ణ మూవీస్
"దేవదాసు"
సినిమాస్కోప్ & ఈస్ట్‌మన్‌కలర్
ప్రత్యేక రేడియో కార్యక్రమం
దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల
వ్యాఖ్యానంతో
వివిధభారతి విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలనుండి
నేటి రాత్రి (4-12-74) 9-30గం॥లకు వినండి.

నిర్యాణము

ది 28-11-74 వతేదీ గురువారం రాత్రిగం. 11-30లకు
గోవాడ పరంధామయ్య
(మాచవరం, పొన్నూరు సమీపజనపదవర్గ మాజీ శాసనసభ్యులు)
స్వగృహంలో స్వర్గస్థులైనారు. ది. 12-12-74 న గురువారం పెద్దకర్మ పొన్నూరు సమీపంలోని మాచవరంలో జరుగును గాన తెలియజేయుట మైనది ఇట్లు,
భార్య: గోవాడ లక్ష్మీతులశమ్మ,
సోదరుడు: గోవాడ సత్యనారాయణ.

ఇంక పనే లేదు
డాబాపైగల నీళ్ళ తొట్టితో!

మీ డాబాపైగల జరువైన నీళ్ళ తొట్టిని తీసి వేసి మీ భవంతికి గట్టితనం కల్పించడంతోపాటు, దానిని అందంగా కనుపింపజేయండి. పైవులతో మీ డాబా అంతా గజిబిజిగాకుండా శుభ్రంగా ఉంచుకొని, మరెందుకైనా ఉపయోగించుకోండి. వాస్ప్ ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా నీటి వనరునుండే పీడనము ద్వారా లభించే చల్లని తాజా నీటిని త్రాగండి.
ఈ సిస్టమ్‌లో ఒక పంప్, మోటార్, నేల బారునగల ప్రెషర్ ట్యాంక్ ఉంటాయి. ప్రెషర్ ట్యాంక్ పీడనము ద్వారా దానికి అమర్చబడిన అన్ని కుళాయిలకు నీటిని సరఫరా చేస్తుంది. ఈ ట్యాంక్ దానంతటదే నింపుతుంది. పంపును స్టార్ట్ చేసే పనిగానీ, ఆపే పనిగానీ లేదు.
వాస్ప్ ఆటోమేటిక్ సిస్టమ్ నీటిని 55 మీటర్ల లోతునుండి పైకి తీసుకురాగల శక్తిగలది. దీనిని గొట్టపు బావి, మామూలు బావి, లోతు బావి, గుప్త జలాశయము, నది, చెరువు మొదలైన ఏ నీటి వనరువద్దనైనా దీనిని అమర్చుకోండి.
Wasp
వాస్ప్-అన్ని పనులకూ అనువైన పంపులు
(ఇంతకు పూర్వం' సైయర్స్)
Ejecto పంపులు

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రైవేట్ లి.
పోస్టుబాక్సు నెం. 1514, 72-200/1
మూసీమంది రోడ్, సికింద్రాబాద్-500003. అం. ప్ర.
TEL Dallaram-WS-170

శ్రీ హంతకుణ్ణి 'పగలీ' చూసింది! కేవలం ఆపిల్లవాని మాటలు ఎవరు నమ్ముతారు? బోరునమ్ముతారా? చూడండి!
డిసెంబర్ 7 విడుదల! ఉదయరాజ్యం
రాజశ్రీ పగలీ కలర్
డైరెక్షన్: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ఎం.రాజశ్రీ ప్రొడక్షన్స్ ప్రొడ్యూసర్స్

ప్రత్తి నుండి అధిక దిగుబడి పొందుటకు
జోలోన్ 35% ఇ.సి.
క్రిమిసంహారిణి ఉపయోగించండి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ వారిచే గుర్తింపబడినది.
ఉత్పత్తిదారులు:
మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర)
పి. బి. నెం. 546, గాంధీనగర్
విజయవాడ-520001
పి. బి. నెం. 243, హైదరాబాద్-500001
నూనెవల్లి, నంద్యాల.
MICO
PFGD.
CHARI

మా తల్లి
అచంట శీతారామమ్మ గారు
వి. 21-11-74 న స్వర్గస్థులైనారు.
ది. 5-12-74 గురువారం అప్పికట్ల (దాపల్లి తాలూకా)లో మా స్వగృహమందు పెద్దకర్మ జరుగును.
శ్రీమతి కె. అమరేశ్వరి (అడ్వకేట్)
శ్రీపతి డి. మంగతాయారమ్మ.
అచంట పురుషోత్తమము.
అచంట సుబాస్‌చంద్రబోస్.

ఆదా చేయడంలోగల ఆనందాన్ని అనుభవించండి
స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకంలో ఆదా చేస్తే మీ డబ్బు ఎలా పెరుగుతుందో చూడండి

స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ పథకం. మీరు ఆదా చేసే చిన్న చిన్న మొత్తాలను పెద్ద పెద్ద మొత్తాలుగా రూపొందించుకునేందుకు అత్యుత్తమైన సులభ మార్గం. ఉదాహరణకి మీరు నెలనెలా రూ. 15 చొప్పున 60 నెలలు ఆదా చేస్తే మీరు లభించేది రూ. 900 మాత్రమే. కాని స్టేట్ బ్యాంక్ రికరింగ్ డిపాజిట్ కాతాలో అయితే అదే సొమ్ము పదకొండు వందల రూపాయలవుతుంది!
ఈ రికరింగ్ డిపాజిట్ పథకం వరుస తప్పకుండా ఆదా చేస్తూ అర్థించే చక్కని అలవాటును మీలో కలిగిస్తుంది. దీనిలో మీరు మీ అవసరాలకు, రాబడికి అనువుగా ఆదా చేసేందుకు వీలయిన పథకాన్ని ఎన్నుకోవచ్చు.
మీరు చేయవలసిందల్లా నెలకు రూ 5, రూ. 10 లేక రూ. 20...చొప్పున రూ. 1000 వరకూ ప్రతినెలా 12, 24, 36, 48 లేక 60 నెలల పరిమితులలో మీకు ఇష్టమైన పరిమితిని ఎన్నుకొని డబ్బు కూడ బెట్టడమే. మీరు కూడ బెట్టిన డబ్బు కాలక్రమేణా పెద్ద పెద్ద మొత్తాలుగా రూపొందుతుంది.
నేడే ఆదా చేయడం ప్రారంభించండి. భారతదేశమంతటా 3000కు పైగా గల మా ఆఫీసులలో ఎక్కడైనా సరే రికరింగ్ డిపాజిట్ కాతాను తెరవండి.
స్టేట్ బ్యాంక్‌లో ఆదా చేయడంతోపాటు అధిక మొత్తాలను అర్జించండి.

స్టేట్ బ్యాంక్
AIYAR5-9.526 TL